

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
ఆదివారం | నవంబర్ 26 2023 | www.navatelangana.com



సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలి

- శాసనసభలో వామపక్షాలు లేకపోవడం ఆందోళనకరం
- ప్రజా పోరాట చరిత్రను తిరగరాద్దం
- సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

శాసనసభలో వామపక్షాలు లేకపోవడం ఆందోళనకరమని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్యని గెలిపించాలని కోరుతూ చేపట్టిన ప్రచారం సందర్భంగా ఇబ్రహీంపట్నంలోని పాషా, నర హరి స్మారక కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్‌తో కలిసి ఆయన మాట్లాడా రు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ తమ అభ్యర్థులను గెలిపించాలం టుందన్నారు. కానీ దేశంలో ఏ పార్టీకి మద్దతు ఇస్తుందో స్పష్టం చేయడం మిగతా 2లో...

పోరుగడ్డపై ఎర్రజెండా రెపరెపలు

- ఇబ్రహీంపట్నం బరిలో దూసుకుపోతున్న సీపీఐ(ఎం)
- కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు దడ
- కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు చేసిన అభివృద్ధితోనే ప్రజల ముందుకు..
- పేదల భూ పంపిణీ చేసిన చరిత్ర రాష్ట్రంలో అత్యధికం
- కృష్ణా జలాలతో ప్రజల గొంతు తడిపింది కమ్యూనిస్టులే
- కుల వివక్షతను అరికట్టడంలో నిర్వీరామ పోరాటం
- ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యకు రైతు, రైతు కూలీలు, కార్మికుల మద్దతు







ప్రజా పోరాటాలకు కంచుకోట ఇబ్రహీంపట్నం. ఎన్నో పోరాటాలు చేపట్టిన ఉద్యమ నేల. ఈ నేలకు ఎర్రజెండాకు వీడదీయలేని బంధం ఉంది. సాయుధ పోరాటంలోనైనా.. స్వాతంత్ర్య భారతంలోనైనా ఈ గడ్డపై కమ్యూనిస్టులే చెరగని ముద్ర వేశారు. పేదలకు భూములు పంపిణీ చేశారు. తాగునీటి గోసను తీర్చారు. బీడు భూములకు సాగునీరూ అందించారు. అందుకే ప్రజలు ఈ ప్రాంతంలో ఎర్రజెండాను గుండెల్లో దాచుకున్నారు. పలు పర్యాయాలు సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి పంపించారు. ఈ సారి కూడా పోరుగడ్డపై సీపీఐ(ఎం) పోటీ చేసింది. మళ్లీ గత వైభవాన్ని పునరావృతం చేయడానికి ప్రస్తుత ఎన్నికల బరిలో ఇక్కడి నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య పోటీ చేస్తున్నారు. నాడు కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు చేసిన పోరాటాలు.. అభివృద్ధే ఎజెండాగా ప్రజల్లోకి వెళ్తున్నారు. ఆయనకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇబ్రహీంపట్నం గడ్డపై మరోసారి సీపీఐ(ఎం) జెండా ఎగరవేసేందుకు కమ్యూనిస్టులు కదం తొక్కుతున్నారు.

2లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

అదుపు తప్పి వాహనం బోల్తా.. ఇద్దరు మృతి

- మృతురాలు బీఆర్ఎస్ నాయకులు
- వికారాబాద్ నుంచి హైదరాబాద్ వస్తుండగా ప్రమాదం



నవతెలంగాణ-మొయినాబాద్

అదుపుతప్పి తుపాన్ వాహనం బోల్తా పడిన ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటన హైదరాబాద్-బీజాపూర్ రహదారిపై అజీజ్‌నగర్ ములమ లుపు వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం దామర్చేడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌లో ఉన్న తమ గ్రామానికి చెందిన వారి ఓట్లు అభ్యర్థించడానికి హైదరాబాద్‌కు వస్తున్నారు. అజీజ్‌నగర్ వద్ద వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో రమేష్(35), బోయ లక్ష్మయ్య (65) ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. వాహ నంలోని మరో ఆరుగురిలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగ్రాతులను హైదరాబా ద్‌లోని వివిధ ఆస్పత్రులకు తరలించారు. ఒక వ్యక్తి చిన్న చిన్న గాయాలతో బయట పడ్డా డు. ప్రమాదానికి కారణం అతివేగమేనని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

- ఎల్లవేళలా మీతో ఉండే వారిని గెలిపించండి
- కాంగ్రెస్, బీజేపీలను చిత్తుచిత్తుగా ఓడించాలి
- మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితాఇంద్రారెడ్డి
- గ్రామాల్లో జోరుగా ప్రచారం
- మంత్రికి ఘన స్వాగతం పలికిన ప్రజలు

5లో...



ఓపిక, సమయస్ఫూర్తితో విధులలో పాల్గొనాలి

- వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి
- పోలీస్ అధికారులతో సమావేశం
- ఎన్నికల విధులపై సలహాలు, సూచనలు

2లో...

అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తాం..

- ఎస్సీ వర్గీకరణ ప్రణాళికలు సిద్ధం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్బన్ పేపర్ లాంటివి
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు అన్యాయం చేసింది ఆ రెండు పార్టీలే
- తుక్కుగూడ బహిరంగ సభలో ప్రధాని మోడీ

2లో...



చర్లపల్లి జైల్‌లో కేసీఆర్‌కు డబుల్ బెడ్రూం తప్పక కట్టిస్తాం

- టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి
- అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాల భర్తీ
- దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధుల కోసం నిలదీయాలని పిలుపు

2లో...



సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలి

(మొదటి పేజీ తరువాయి)

లేదన్నారు. కేసీఆర్ వ్యవహార శైలి చూస్తుంటే బీజేపీకి కూడా మద్దతు ఇస్తారని అనుకోవాలా? లేక ఇండియా కూటమికి మద్దతు ఇస్తారా అన్నది స్పష్టత లేదన్నారు. బీజేపీతో సర్దుబాటు చేసుకునే ముందుకు పోతున్నట్లు అర్థమవుతుందన్నారు. అవసరమైతే బీజేపీకి అవకాశం లేకపోతే కాంగ్రెస్ అన్నట్లుగా ఆ పార్టీ వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. లౌకిక, ప్రజాస్వామ్య విధానాలను కాలరాస్తున్న మతోన్మాలను బీజేపీకి పట్ల తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ముందుకు సాగాలని కోరారు. తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీకి ఒక్క ఓటు కూడా పడకుండా వామపక్షాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. ఆ పార్టీ గెలువని స్థానాల్లో సైతం ఒక్క ఓటు కూడా పడకుండా వామపక్షాలు పని చేస్తున్నాయన్నారు. మరోవైపు బీజేపీ పట్ల కాంగ్రెస్ కఠినమైన వైఖరిని తీసుకోవాలన్నారు.

తెలంగాణ శాసనసభలో వామపక్షాలు లేకపోవడం ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యం కాదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కాంగ్రెస్ గెలిచిన ప్రజలకు లాభం జరగదన్నారు. అధికారంలో ఉన్న సందర్భాల్లో ప్రజా ఉద్యమాలపై నిర్బంధాలు, అరెస్టులు, దాడులు కొనసాగాయని చెప్పారు. ఆ పార్టీలన్నీ అన్యాయాలు, అక్రమాలకు పాల్పడినవేనని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా అదే పద్ధతిని కొనసాగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో వామపక్షాలు, అందులోనూ సీపీఐ(ఎం) ప్రాతినిధ్యం అవసరమన్నారు. రాష్ట్రంలో 19 స్థానాల్లో సీపీఐ(ఎం), ఒక్క స్థానంలో సీపీఐ, మరికొన్ని స్థానాల్లో వామపక్ష శక్తులు పోటీ చేస్తున్నాయని ఆ పార్టీలకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజా, భూ పోరాటాల చరిత్రను తిరగ రాద్దామని చెప్పారు. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టులకు ప్రజల్లో ఆదరణ మెండుగా ఉందన్నారు. పగడాల యాదయ్యకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, జగదీష్ మండల కార్యదర్శి సిహెచ్ జంగయ్య, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష్, నాయకులు రామకష్టారెడ్డి, ఆనంద్, పురుషోత్తం తదితరులు ఉన్నారు.

చర్లపల్లి జైల్‌లో కేసీఆర్‌కు డబుల్ బెడ్రూం తప్పక కట్టిస్తాం



నవతెలంగాణ-ఆమనగల్

ప్రజలకు డబుల్ బెడ్రూం కట్టిస్తానని మోసం చేసిన కేసీఆర్‌కు చర్లపల్లి జైలులో డబుల్ బెడ్రూం తప్పక కట్టిస్తామని టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆమనగల్ పట్టణంలో కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులపై కక్ష కట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం నవంబర్ 19 వ తేదీనే చెల్లించాల్సిన రైతుబంధు సాయాన్ని నెల చివర్‌లో విడుదల చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా నెల రోజుల్లో ఎకరాకు రూ.15 వేల చొప్పున మిగిలిన డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు ఎందుకు ఇయ్యలేదని గ్రామాలకు వచ్చే నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఈ ప్రాంతానికి చెందిన బూర్గుల రామకృష్ణారావును ముఖ్యమంత్రి చేసిందని, అదేవిధంగా ఇదే ప్రాంతానికి చెందిన సూదిని జయపాల్ రెడ్డి రాష్ట్ర దేశ రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఈప్రాంతానికి చెందిన తనకు పీసీసీ పదవి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ రుణం తీర్చుకోవాలంటే అందరూ ఏకతాటిపై నిలిచి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు. రైతుల సంక్షేమం కోసం నాగార్జున సాగర్, శ్రీశైలం డ్యాం లాంటి అనేక సాగునీటి ప్రాజెక్టులను కట్టడంతో పాటు హైదరాబాద్ పరిసర జిల్లాలో అనేక కర్మాగారాలను ఏర్పాటు చేసి ఆయా రంగాల్లో ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని ఆయన చెప్పుకొచ్చారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పని చేసే కాంగ్రెస్‌కు అండగా నిలవాలని ఆయన కోరారు. ఇన్నిసార్లు ఓడిపోయాను ఒకసారి గెలిపించండి కండ్లకు జండుబామ్ పెట్టుకొని ఏడ్చినట్టు నటిస్తున్న నాయకుల మోసపూరిత మాటలకు మోసపోకుండా చేతి గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, ఉపాధ్యక్షులు మల్లు రవి, పీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, బిచ్యా నాయక్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోరుగడ్డపై ఎర్రజెండా రెపరెపలు

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టులు విజయం సాధించిన నియోజకవర్గాల్లో ఇబ్రహీంపట్నం ఒకటి.. స్వాతంత్రానికి ముందు నుంచే ఇక్కడి ప్రజలకు కమ్యూనిస్టులతో సంబంధాలు ఉన్నాయి. నిజాం సర్కారు చేతిలో బంధీగా ఉన్న ప్రజలను రక్షించడంలో ఎర్రజెండా అండగా నిలిచింది. అప్పటి నుంచి ఇక్కడి ప్రజలు ఎర్రజెండాను అక్కున చేర్చుకున్నారు. 1952లో జరిగి మొదటి ఎన్నికల్లో పీపుల్ డెమెక్రటిక్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కే. పాపిరెడ్డి గణవిజయం సాధించారు. తరువాత జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి కమ్యూనిస్టులో కొంత విబేధాలతో ' సందట్లో సడె మీయ ' అన్న చందంగా కాంగ్రెస్ కైవసం చేసుకుంది. 1989లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) అభ్యర్థి కొండిగారి రాములు విజయం సాధించారు. 1994లో కూడా మరోసారి సీపీఐ(ఎం) అభ్యర్థి కొండిగారి రాములు గెలుపొందారు. 1999లో టీడీపీ ప్రాతినిధ్యం వహించగా.. 2004లో సీపీఐ (ఎం) అభ్యర్థి మస్కు నర్సింహ్మా విజయం సాధించారు. ఈ ప్రాంతంలో కమ్యూనిస్టులు ప్రజలకు చేసిన సేవ మరువలేనిది. రాష్ట్రంలో అత్యధికంగా ప్రభుత్వ భూమి పంపిణీ చేసింది ఈ ప్రాంతంలోనే. ప్రజల ఆదే విశ్వాసంతో ఎర్రజెండాను అక్కున చేర్చుకుంటున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, బీఆర్ఎస్ నుంచి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, సీపీఐ(ఎం) నుంచి పగడాల యాదయ్య పోటీలో ఉన్నారు.

కమ్యూనిస్టులు ఎమ్మెల్యేలుగా చేసిన అభివృద్ధితోనే ప్రజల ముందుకు

కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు ఈ ప్రాంతంలో మూడు సార్లు ప్రాతినిధ్యం వహించారు. వారు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. ఎన్నో ఏండ్లగా తిష్ట వేసిన సమస్యలకు శ్వాశత పరిష్కారం చూసి ప్రజల మన్ననలు పొందారు. అతిపెద్ద సమస్య అయిన తాగునీటి సమస్యకు స్వస్తి చెప్పిన ఘనత కమ్యూనిస్టు ఎమ్మెల్యేగా మస్కు నర్సింహ్మాకే దక్కింది. నిత్యం రద్దీగా ఉండే నాగార్జునసాగర్ రోడ్డు విస్తరించడంలోనూ కీలక భూమిక పోషించారు మస్కు నర్సింహ్మా. కొండిగారి రాములు ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహించిన సమయంలో ఈ ప్రాంతంలో భూమిలేని నిరుపేదలకు భూములు పంపిణీ చేశారు. వ్యవసాయ కూలీలకు రైతులు అయ్యే అవకాశం కల్పించారు. నాటి కమ్యూనిస్టులు చేసిన అభివృద్ధి తప్పా తరువాత గెలిచిన ఎమ్మెల్యేలు చేసింది ఏమీ లేదు. ఈ సారి సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపిం చుకుంటామని ప్రజల చెబుతున్నారు. ప్రచారంలో ఆ పార్టీ అభ్యర్థికి వస్తున్న ప్రజాదరణే ఇందుకు నిదర్శనం.

బీడు భూములకు సాగునీరు అందిస్తాం : సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య

ఇబ్రహీంపట్నంలో ఎర్రజెండాను గెలిపిస్తే కృష్ణా జలాలతో ఈ ప్రాంత బీడు భూములకు సాగు నీరు అందిస్తాం. రైతుల కష్టాలు తీర్చేందుకు కృషి చేస్తాం. అసైన్డ్ భూములపై పేదలకు హక్కు కల్పించేందుకు, పీఓటీ భూములు పేదలకు దక్కే విధంగా చేస్తాం. మంచాల, యాచారం ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేస్తాం. పరిశ్రమలలో స్థానికులకు ఉపాధి కల్పించి.. నిరుద్యోగ సమస్యలు పరిష్కారిస్తాం. గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తుంటే ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ సారి ప్రజల ఆశీర్వాదంతో అసెంబ్లీలో అడుగుపెడుతా.

కమ్యూనిస్టులు చేసిన అభివృద్ధే తప్పా ఇతరులు చేసిందేమీ లేదు

ఈ ప్రాంతంలో కాంగ్రెస్ తరువాత, టీడీపీ కూడా ఎక్కువ కాలం ప్రాతినిధ్యం వహించింది. కానీ వారు ఈ ప్రాంతంలో చెప్పుకోదగ్గ చేసిన అభివృద్ధి ఏమీ లేదు. కేవలం తాత్కలిక అభివృద్ధి పనులతో కాలం ఎల్లాదీశారు. దాంతో ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రజల ముందుకు సంక్షేమ పథకాల పేరుతో వెళ్లడం తప్పా ప్రజల శ్వాశత సమస్యలు పరిష్కారం చేశామని చెప్పడానికి అవకాశమే లేదు. ఇక్కడ కమ్యూనిస్టులు గెలిస్తేనే ప్రజల శాశ్వత సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

అందరూ ఓపికగా, సమయస్ఫూర్తితో విధులలో పాల్గొనాలి

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా ప్రతీ ఒక్క పోలీస్ అధికారి కష్టపడి పని చేయాలని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి సూచించారు. అందరూ ఓపికగా.. సమయస్ఫూర్తితో విధులలో పాల్గొనాలని తెలిపారు. శనివారం పోలీసు అధికారులంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూట్ మొబైల్ అధికారులు అప్రమతంగా ఉంటూ అందరూ అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. అతి సున్నితమైన గ్రామాలలో బందోబస్త్ నిర్వహించే పోలీస్ అధికారులు జాగ్రత్త గా ఉండాలన్నారు. సీసీటీవీల పర్యవేక్షణలో పోలింగ్ జరుతున్న విషయాన్నీ ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ఎప్పటికప్పుడు రూట్ మొబైల్ అధికారులతో సమన్వయంతో ఉంటూ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే



విధంగా చూడాలన్నారు. ఎవ్వరుకూడా పోలింగ్ స్టేషన్‌లలోకి సెల్‌ఫోన్‌లు, కెమెరాలు, వీడియో రికార్డుర్లు తీసుకోని వెళ్లకుండా చూడాలని అన్నారు. సోషల్ మీడియాలో శాంతి భద్రతలకు విఘతం కల్గించే ఫోటోలు, వీడియోలు, పుకార్ల పైన పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాన్నారు. ఈ సమావేశంలో టీడీపీ అదనపు ఎస్పీ మురళీధర్, వికారాబాద్ డీఎస్పీ నర్సింహులు, సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్లు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్
- సులేమాన్ నగర్ డివిజన్‌లో విస్తృత ప్రచారం
- ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టిన మైనారిటీలు

నవతెలంగాణ-రాజేంద్రనగర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మైనార్టీ సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ అన్నారు. శనివారం సులేమాన్ నగర్ డివిజన్‌లో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. సులేమాన్‌నగర్, నౌ నెంబర్, పహాడి నిర్వహించిన రోడ్ షోలో స్థానిక మైనారిటీలు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రకాష్‌గౌడ్‌కు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్‌కు కంచుకోట అన్నారు. ఇక్కడ ఇతర పార్టీలకు స్థానం లేదన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మైనారిటీల కోసం షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతోమంది నిరుపేద మైనార్టీ ఆడపిల్లలకు పెళ్లి చేయడానికి ఆర్థిక సాయం చేసిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని అన్నారు.

అదేవిధంగా మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులకు ప్రత్యేక రుణాలు అందజేసి వారు వ్యాపారంలో రాణించడానికి కృషి చేస్తారని గుర్తు చేశారు. సులేమాన్‌నగర్, శాస్త్రిపురం డివిజన్‌లో గతంలో తాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉండేదని, ఆ సమస్యను ఇప్పుడు పూర్తిగా పరిష్కరించామని తెలిపారు. ప్రజలు ఈసారి



ఆలోచించి ఓటు వేయాలని పనిచేసే ప్రభుత్వానికి ఓటు వేస్తే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. కేవలం ఎన్నికల సమయంలో కనిపించే పార్టీలను ప్రజలు తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మతాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందాలని చూసే బీజేపీని ప్రజలు తిరస్కరిస్తారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న ఈ 10 సంవత్సరాలలో ఎక్కడ శాంతి భద్రతల సమస్యను తలెత్తకుండా పరిపాలన కొనసాగించిన ఒకే వ్యక్తి సీఎం కేసీఆర్ మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. మతతత్వ పార్టీలకు తెలంగాణ రాష్ట్రంలో స్థానం లేదన్నారు. మరోసారి బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ముర్తుజా, నయుం, ముఖీ చాంద్, మహమ్మద్ గౌస్, పాషా బాయ్, తదితరులు పాల్గొన్నారు.



బీసీని సీఎం చేస్తాం..

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని ప్రధాని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారు. మోడీ మాట ఇస్తే తప్పడు అని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సామాజిక వర్గాలను కాంగ్రెస్, బీజేపీలు అన్యాయం చేశాయని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడలో నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతల గర్వాన్ని, అహంకారాన్ని అణచాలని పిలుపునిచ్చారు. దళితుడిని సీఎం చేస్తానని చెప్పి కేసీఆర్ మాట తప్పారంటూ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీఆర్ఎస్ కార్బన్ పేపర్‌గా మారుతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటే.. కాంగ్రెస్‌కు ఓటు వేసిన బీఆర్ఎస్‌కు వేసినట్టే..! అని అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో పింఛన్‌దారులకు, ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి వేతనాలు, పింఛన్ అందడం లేదన్నారు.

ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని.. తెలంగాణలో తమకు అధికారమిస్తే మాదిగ సామాజిక వర్గానికి న్యాయం చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేశామని తెలిపారు. సుప్రీంకోర్టులో మాదిగ సామాజిక వర్గం తరపున న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రణాళిక తయారవుతోందన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని బీఆర్ఎస్ అవినీతిని పారద్రోలాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీజేపీపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్‌కు వేసే ప్రతి ఓటుతో బీఆర్ఎస్‌కు లబ్ధి చేకూరుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ దళితులకు, బీసీలకు చేసిందేమీ లేదని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేశారని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణలో బీజేపీ పాలనపై నమ్మకం పెరుగుతోందన్నారు. బీఆర్ఎస్‌ను ఓడించే సత్తా బీజేపీకే ఉందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటే..





- ఆ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలి
- తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం
- మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచెన్నగారి లక్ష్మారెడ్డి
- శంషాబాద్ లో మీడియా సమావేశం

నవతెలంగాణ-శంషాబాద్

రాష్ట్రంలో ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ఈ సారి అధికారం కైవసం చేసుకోవడం ఖాయమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఆయన శంషాబాద్‌లోని ఎంఎంఆర్ గార్డెన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న బీఆర్ఎస్, సీఎం కేసీఆర్‌ను ప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ ఈ పదేండ్లలో ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. గతంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు, రాజీవ్ గృహకల్ప ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. కానీ సీఎం కేసీఆర్ పరిపాలనలో ఇవేమీ ప్రజలకు దక్కలేదన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ మాత్రమే పేదలకు ఆదు కుంటుందన్నారు. 6 గ్యారంటీలతో పేద ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవడం కోసం మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వచ్చిందన్నారు. ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో కాంగ్రెస్‌ను గెలిపించాలన్న కాంక్షతో ఉన్నారన్నారు. మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోతున్నారని తెలిపారు.

మైనార్టీలు మోసపోవద్దు

రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు కుమ్మక్కై పరిపాలన చేస్తు మైనార్టీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ మోసం చేస్తున్నాయని విమర్శిం చారు. మైనార్టీ సోదరులు మహిళలు ఈ మూడు పార్టీల ఉచ్చులో పడద్దని కోరారు. బీజేపీ, ఎంఐఎం మతోన్మాద ఏజెండాతో ప్రజలను రెచ్చగొడుతున్నా యని తెలిపారు. ఈ మతోన్మాద పార్టీలతో బీఆర్ఎస్ పార్టీ కుమ్మక్కై మైనార్టీలను మోసం చేస్తున్నదని అన్నారు. ఈ మూడు పార్టీల్లో ఏ ఒక్క పార్టీకి ఓటు వేసిన ఈ మూడు పార్టీలకు ప్రయోజనం జరుగు తుందని తెలిపారు. మైనార్టీల అభివృద్ధికి ఆటంకంగా మారిన ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్‌లను చిత్తుగా ఓడించాలని మైనార్టీలకు పిలుపునిచ్చారు. లౌకిక ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం ఉన్న పార్టీ కాం గ్రెస్ మాత్రమే అన్నారు. మైనార్టీలు ఆలోచించి కాం గ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరా రు. కార్యక్రమంలో పెద్ద షాపూర్ సర్పంచ్ చెక్కల చంద్రశేఖర్ ముదిరాజ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ యాదవ్, మండల అధ్యక్షులు గడ్డం శేఖర్‌యాదవ్, చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, జలపల్లి నరేందర్, మైలారం సులోచన, రాములు నాయక్, చిలకమర్రి మహేందర్ జిల్లా ఆనంద్, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి



- పార్టీలో చేరిన యువత



నవతెలంగాణ-తాండూరు

తాండూరు మున్సిపల్ కేంద్రంలోని 33వ, 17వ వార్డులో శనివారం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి బీఆర్ఎస్ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. 17వ వార్డులో భారీ ఎత్తున యువత ఆర్తి రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఆర్తిరెడ్డి మాట్లాడుతూ..తాండూరులో కాంగ్రెస్ ఖేల్ ఖతం.. దుకాణం బంద్ అయిందన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ఆగం కావ్వొదన్నారు. తాండూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఈ ప్రాంత బిడ్డ రోహిత్ రెడ్డికి మద్దతుగా ఉండాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సింధుజ నరేందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కప్పగంతులకు భలే గిరాకీ

- ఏ చిన్న పదవిలో ఉన్నా లక్షల్లో డిమాండ్
- జంప్ జిలానీల ద్వారా ఓట్లు పడతాయని అంచనాల్లో అభ్యర్థులు
- పార్టీలు మారుతున్న వారిలో అధికం స్థానిక ప్రజాప్రతినిధులు
- ఇరు పార్టీల అభ్యర్థులతో బేరసారాలు

నవతెలంగాణ-పరిగి

ఎలక్షన్ దగ్గర పడడంతో జంప్ జిలానీల కాలం నడుస్తోంది. పరిగి నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీలో నాయకులు పార్టీ మారడం నిత్యకృతంగా మారింది. భుజాల మీద కండువాలు మార్చినట్టు పార్టీలు మారు తున్న ఈ నాయకుల వెనుక ఓ ఆర్థిక కోణం కూడా దాగుంది. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు తమకు నియోజకవర్గంలో అనుకూలమైన వాతావరణం బాగుందని చెప్పుకుంటూ, మరోవైపు ప్రత్యర్థి పార్టీ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు గాలం వేస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచేందుకు పడుతున్న పాటల్లో భాగంగానే ఈ చేరికలన్నీ ఉంటున్నాయన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రధానంగా ఆయా గ్రామాల్లోని సర్పంచులు, మాజీ సర్పంచులు, మండలాలలోని ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీలు మారుతున్నారు. పార్టీలు మారుతున్న నాయకులకు ఆయా రాజకీయ పార్టీ అభ్యర్థులు ఆర్థికంగా ఎంతో కొంత ముట్ట చెబుతున్నారు. నిన్నా మొన్నటి దాకా ఒక పార్టీ కండువాతో ప్రచారం చేసిన కొందరు నాయకులు ఒక్క రోజు తేడాతో మరో పార్టీలో ప్రచారం చేస్తున్నారు. వారి మెడలో కండువాలు మారిపోతున్నాయి. ఒక పార్టీకి చెందిన ఏ స్థాయి నాయకుడు పార్టీ మారితే అదే స్థాయిలో ఉన్న ఎదుటి పార్టీ నాయకుడిని తమ పార్టీలో చేర్చుకునేందుకు డబ్బును నీళ్లలా ఖర్చు చేసున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇంకా మరి కొందరైతే పార్టీ మారి పట్టుమని నాలుగైదు రోజులు గడవకుండానే తిరిగి వెనక్కి వచ్చేస్తున్న ఉదంతాలూ ఉన్నాయి. ప్రధానంగా గ్రామీణ ప్రాంత నేతల్లో ఈ ఒరవడి ఎక్కువగా కనపిస్తోంది.

లక్షల్లో బేరసారాలు

పరిగి నియోజకవర్గంలో ప్రధాన పార్టీల మధ్య పోటీ రసవత్తరంగా మారడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీల్లో జరుగుతున్న చేరికలు చర్చనీయంగా మారాయి. 30వ తేదీ ఎన్నికలు జరగనున్నడంతో ప్రధాన పార్టీల మధ్య పోరు రసవత్తరంగా మారింది. ఎన్నికల్లో పోటీలో నిలబడిన అభ్యర్థులు, వారి వారి పార్టీలు బలంగా ఉన్నాయని చెప్పుకోవడానికి ఇతర పార్టీ వారిని తమ పార్టీలోకి చేర్చుకోవడం తప్పడంలేదు. ఇలా ప్రతీ పార్టీలో కొనుగోళ్ల వ్యవహారం నడుస్తుంది. ఇటు నుంచి ఆటు అటు నుంచి ఇటు ఇలా పార్టీల్లోకి జరుగుతున్న కప్ప గంతులు పూర్తిగా లక్షల రూపాయల ఖర్చు పెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో, పట్టణ స్థాయిలో



భారీగా ఓట్లు ఉన్న నాయకులకు భారీ స్థాయిలో ముడుపులతో పాటు, పదవులు కూడా ఇస్తామని హామీ ఇచ్చి మరి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. అంతేకాకుండా యువతను తమ పార్టీలో చేర్చుకునేందుకు టూర్లు,డబ్బులను ఎరగా చూపి కండువాలను కప్పుతున్నారు.దీనితో కప్పగంతులకు భారీ డిమాండ్ ఏర్పడింది.ప్రజలకు మంచి చేసినప్పుడు అభివద్ధి కనిపిస్తున్నప్పుడు నాయకులకు డబ్బులిచ్చి కాపాడుకోవాలన్న ఆరాటం ఎందుకు,ప్రజలనే నమ్ముకుంటే సరిపోతుంది కదా అని పలువురు పేర్కొంటున్నారు.

ఖర్చవుతున్న కండువాలే లెక్క

కొత్తగా తమ పార్టీలోకి ఎందరు వచ్చారన్న లెక్క తేల్చేందుకు తాము వినియోగించి పార్టీ కండువాలను లెక్కగడుతున్నారు. ప్రతీ అభ్యర్థి వేల సంఖ్యలో కండువాలు తెప్పించారు. పార్టీ మారే ప్రతీ వారికి మెడలో పార్టీ కండువాలు కప్పడం ఆనవాయితీ. అయిపోయిన కండువాల సంఖ్యను బట్టి ఎంత మంది తమ పార్టీలోకి వచ్చారో ఓ లెక్కకు వస్తున్నారు. ఇలా పార్టీలు మారుతున్న జంపు జిలానిలతో ఎవరికి ఎంత కలిసి వస్తుందో వేచి చూడాలి.

మంచాల మండలంలో కాంగ్రెస్‌కే అధిక మెజార్టీ



- కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-మంచాల

మండలంలో కాంగ్రెస్‌కు తిరుగులేదని కాంగ్రెస్‌కే అధిక మెజార్టీ వస్తుందని కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజక వర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని బోడకొండకు చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన వారు కాంగ్రెస్‌లో చేరారని పార్టీ మండలంలో తిరుగులేని శక్తిగా నిలించిందన్నారు. ప్రతి గ్రామం మండలంలోనూ అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలోనాయకులు, మార సురేష్, జటోత బిచ్చునాయక్ తదితరులున్నారు.

చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయండి



- బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-కోట్‌పల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయండి అని మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఒగ్లాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి గెలుపు కోసం గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓటు వేస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తాడని తెలిపారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, నాయకులు రాజు, బాల్‌రెడ్డి, నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ సొంత గూటికి చేరిన కాంగ్రెస్ నాయకులు



- దోమ జడ్పీటీసీ నాగిరెడ్డి

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని బొంపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు కిష్టపురం రమేష్, బెస్త రమేష్, నాయ్యుం, కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. శనివారం బొంపల్లి ఎంపీటీసీ రాఘవపురం రాములు ఆధ్వర్యంలో దోమ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో చేరారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు గోపాల్ గౌడ్, బొంపల్లి ఉపసర్పంచ్ రఫీక్ పాష, మాజీ ఎంపీటీసీ ముద్దం సంగయ్య, షఫీ, షేర్‌ఖాన్, మోయిన్‌పాష, పవన్ యాదవ్, మాన్య నాయక్, గూడెంఖలీల్, గౌసుద్దిన్, ముద్దం అనంతయ్య, మోసిన్, వై.వెంకటయ్య, జహంగీర్, రావుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మండల కేంద్రంలో భవానీ మాత మందిర్‌లో కార్తీక మాసం సందర్భంగా ధూప దీప నైవేద్యాల కోసం రూ.5016 పూజారులకు బీఆర్ఎస్ నాయకురాలు అన్నపూర్ణ అందించారు. **నవతెలంగాణ-మర్పల్లి**

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
ఆదివారం | నవంబర్ 26 2023 | www.navatelangana.com

మహేష్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

- బీఆర్ఎస్ నాయకులు మాలే కృష్ణ గౌడ్



నవతెలంగాణ-కుల్కచర్ల

పరిగి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి మహేష్ రెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణగౌడ్ అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల మహేష్ రెడ్డిని గెలిపించాలని డమ్మీ ఈవీఎంలతో ఓటర్లకు బ్యాలెట్ నమూనాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రుక్మద్దీన్, యూత్ బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు మేకల యాదగిరి, తుప్పలి మహేష్ కుమార్, కటికె నరేష్, తాజుద్దీన్, తుప్పలి మనోజ్ కుమార్, మడియకాడి భగత్, చాకలి కృష్ణయ్య, మాలే రాములు, తుప్పలి మల్లయ్య, శావుకు పెంటయ్య, బండని రాజు, కంకంటి కృష్ణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





బీఆర్ఎస్ అవినీతిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం

- కల్వకుంట్ల కుటుంబాన్ని గద్దె దించుతాం
- మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచెన్న గారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-కందుకూరు

కేసీఆర్ అవినీతిని బయటకు తీసి కల్వకుంట్ల కుటుంబం దోచుకున్న అవినీతి సొమ్మును వసూలు చేసి పేద ప్రజలకు పంచుతామని తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం కందుకూరు మండల్ మీర్ ఖాన్‌పేట, ఆకుల మైలారం గ్రామాల్లో కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచెన్న గారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోనికి వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ఆరు లక్షల కోట్లు రూపాయల దోచుకున్నాడని కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాగానే ఆ డబ్బులు రికవరీ చేసి పేద ప్రజలకు పంచుతామన్నారు. ఈ దేశానికి రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సేవలు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చింది అన్నారు. ఇచ్చిన రాష్ట్రాన్ని దోచుకొని తిన్న కేసీఆర్ ఇంటికి పరిమితం కావాల్సి వస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ, రైతుల రుణమాఫీ, అభయా హస్తం కాంగ్రెస్ పార్టీ పెట్టిన పథకాలే అన్నారు. వైన్ షాపులు రద్దుచేసి ప్రజలకు స్వచ్ఛందమైన పరిపాలన అందిస్తామన్నారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచెన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ప్రభుత్వం అధికారం రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గంలో ఇండ్ల స్థలాల విషయంలో స్థానికేతరులకు డబల్ బెడ్ రూమ్ ఇచ్చారని ఆరోపించారు. మా ప్రభుత్వం రాగానే స్థానికులకే ఇండ్ల స్థలాలు కేటాయిస్తామన్నారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తామన్నారు. రైతులకు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. 500 కే సిలిండర్ గ్యాస్ అందజేస్తామన్నారు. ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఏనుగు జంగారెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షులు సభావాత్ కృష్ణా నాయక్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించండి'



నవతెలంగాణ-చేవెళ్ల

కేసీఆర్ చేసిన అభివృద్ధికి మరోసారి పట్టం కట్టాలని హస్తేపూర్ గ్రామ సర్పంచ్ వెంకటయ్య అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని హస్తేపూర్ గ్రామంలోని పలు కాలనీలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలె యాదయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను గెలిపించి మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల మన్ననలను పొందుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని వాటిని కూడా చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తున్నారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నట్టు తెలిపారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఆగం చేయాలనే కుట్ర చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో హస్తేపూర్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

గులాబీ మయమైన ఆదిబట్ల మున్సిపాలిటీ





నవతెలంగాణ-ఆదిబట్ల

అభివృద్ధి చేస్తున్న నాయకుడిని మరోసారి గెలిపించాలని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రజలను కోరారు. శనివారం ఆదిబట్ల మున్సిపాలిటీ గ్రామాలు చింతపల్లిగూడ, మంగల్‌పల్లి, కొంగర కలాన్, ఆదిబట్ల, సాహెబ్‌గూడలో విస్తృత ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ ఆదిబట్ల మున్సిపాలిటీ అధ్యక్షులు కొప్పు జంగయ్య అధ్యక్షతన నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడారు. గడిచిన తొమ్మిదిన్నరేండ్లలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. మళ్లీ గెలిపిస్తే కొత్త పనులతో పాటు పెండింగ్ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం కొప్పు జంగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దని తెలిపారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ప్రచార ఇన్‌చార్జి తీగల కృష్ణారెడ్డి, ఆదిబట్ల మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ కోరే కలమ్మ జంగయ్య కౌన్సిలర్స్ నారని మౌనిక, నాగేష్, కో-ఆప్షన్ మెంబర్ పల్లె గోపాల్ గౌడ్, ఆదిబట్ల మున్సిపాలిటీ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పొట్టి శ్రీకాంత్, పాశం రవీందర్ గౌడ్, డొంకని బాలకృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొప్పుల మహేష్ రెడ్డికి ఓటేద్దాం.. బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం

- పరిగి అభివృద్ధి మహేష్‌రెడ్డి సారథ్యంలోనే సాధ్యం





నవతెలంగాణ-దోమ

రాష్ట్ర ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాయని, కొప్పుల మహేష్ రెడ్డికి ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపిద్దామని దోమ సర్పంచ్ కె.రాజిరెడ్డి, రైతు సమితి అధ్యక్షులు లక్ష్మయ్య అన్నారు. శనివారం దోమ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కే.మహేష్‌రెడ్డిని మరొక్కసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్ని ఎత్తుగడలకు పాల్పడినా పరిగి గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. పరిగి శాసన సభ్యుడిగా కొప్పుల మహేష్ రెడ్డి మూడోసారి ప్రమాణ స్వీకారం చేసేది ఖాయమన్నారు. ఎన్నికల ముందొచ్చి మాయమాటలు చెప్పే కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయ మాటలను నమ్మొద్దన్నారు. కరెంటు కష్టాలు తీసుకొచ్చే కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో కొప్పుల మహేష్ రెడ్డి నీ గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఖాజపాషా, పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ గౌడ్, నాయకులు బిచ్చయ్య, నారాయణ, బండి సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, మైను, హర్షద్, చోటు, హైమద్, కావాలి ఆంజనేయులు, చంద్రారెడ్డి, నరేశ్, ప్రసాద్, పెంటయ్య, ముస్తఫ, కార్యకర్తలు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
ఆదివారం | నవంబర్ 26 2023 | www.navatelangana.com

సబ్బండ వర్గాలూ కారుకే మొగ్గు



మంచిరెడ్డి కిషన్ రెడ్డి

నవతెలంగా-అబ్దుల్లాపూర్ మెట్

సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆస్వాదిస్తూ అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్‌ను కోరుకుంటున్నారని ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి





- **బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

నవతెలంగాణ-మహేశ్వరం

అభివృద్ధికి పట్టం కట్టండి బీఆర్ఎస్‌ను ఆదరించండి అని బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం రావిర్యాల, మోహబ్బత్ నగర్, కేసి. తండా, మహేశ్వరం, తుక్కుగూడ జరిగిన రోడ్ షోలలో మంత్రి ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ..బీజేపీ, కాంగ్రెస్‌లు రైతుల పాలిట శత్రువులని విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. రైతులకు రైతుబంధు నిధులను ఇవ్వకుండా ఉండేందుకు కాంగ్రెస్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వడంతో రైతులకు న్యాయం జరిగిందని మంత్రి తెలిపారు. తెలంగాణలో కర్ణాటక మోడల్ అమలు చేస్తామని పేర్కొంటూ రైతులకు 3 గంటల కరెంటుచాలని కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అనడం శోచనీయమని మంత్రి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు అందిస్తున్నా. కేవలం 3 గంటలు రైతులకు చాలనీ అవమానపరచడం కాంగ్రెస్‌కు తగదని మంత్రి తెలిపారు. అవసరమైతే రైతులు 10 ఎచ్‌పి మోటార్లు బిగించుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఉచిత సలహాలు ఇస్తున్నారని విమర్శించారు.

ఎల్లవేళలా మీతో ఉండే వారిని బలపర్చండి

రానున్న కాలంలో తుక్కుగూడ ప్రాంతం మరో హైటెక్ సిటీగా మారబోతుందన్నారు. రూ.6600 కోట్లతో శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు మెట్రో రైలు....ఈ ప్రాంతం దశ,దిశ ఉహాలకందని విధంగా మారనుందన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్న అంశాలను విస్తృతంగా ప్రజల్లో తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేసారు. మహేశ్వరం నియోజకవర్గములో వేల కోట్ల నిధులు ఖర్చు చేసి అన్ని రంగాల అభివృద్ధికి బాటలు వేసినట్లు తెలిపారు. కందుకూరు మండలంలో మెడికల్ కళాశాల, 450 పడకల ఆస్పత్రి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాద్ రెడ్డి, ఎస్సీ ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహ, ఇన్‌చార్జి ఎంపీపీ సునితా ఆంధ్యానాయక్, జిల్లా రైతుసమన్వయ సమితి నాయకుడు కూనయాదయ్య, బీసీ సెల్ నియోజక వర్గం అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, నియోజక వర్గం ఉపాధ్యక్షుడు హనుమగల్ల చంద్రయ్య, కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్, ఎస్టీసెల్ అధ్యక్షుడు లచ్చానాయక్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంగోతు రాజునాయక్, రంగారెడ్డి జిల్లా కమిటీ చైర్మన్ మది కరుణాకర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు థామస్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రయ్య ప్రధాన కార్యదర్శి రాఘవేందర్రెడ్డి, రాజునాయక్, మోతిలాల్, సాలీ వీరానాయక్, రాజునాయక్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ అధ్యక్షులు జంగయ్య వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నియంతృత్వ దోపిడీ పాలనను ఓడించండి

- **మాజీ ఐఏఎస్ అకునూరి మురళీ**

నవతెలంగాణ-వికారాబాద్ రూరల్

వికారాబాద్ మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక వ్యవస్థాపకులు మాజీ ఐఏఎస్ అధికారి అకునూరు మురళీ మాట్లాడుతూ. ప్రజల సుదీర్ఘ సమిష్టి పోరాటాల, త్యాగాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ కేసీఆర్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నిలువునా పాతిపెట్టిందన్నారు. నాటి ఉద్యమ అంశాలు నేటి సీఎం కేసీఆర్ పాల నలో పూర్తిగా విఫలమయ్యాయని తెలంగాణలోని సమస్త పరిపాలన వ్యవస్థలు అన్ని అధికార విభాగాలు సీఎం కేసీఆర్ కుటుంబానికి తొత్తులుగా మారాయన్నారు. తెలంగాణలో విద్యా,వైద్యం ఖర్చుతో ప్రజల సొమ్మంత కార్పొరేటు సం స్థలు దోచుకుంటున్నాయన్నారు. ఉద్యోగాల భర్తీ ఎన్నికల ముందే గందరగోళంగా పరీక్షలు నిర్వహిస్తూ నిరుద్యోగుల జీవి తాలతో ఆడుకుంటుంది ప్రభుత్వమ న్నారు. పేపర్లో లీకులు అద్వానమైన పోటీ పరీక్షలు నిర్వహ ణతో 30 లక్షల నిరుద్యోగ కుటుంబాల బతుకులను ఆగమ్యగోచరంగా మార్చిందన్నారు. విదేశీ యా త్రలు చేస్తున్న మో డీ దేశంలో సాగిస్తున్న అమానుష, విద్వేష రాజకీయాలను దాచిపెడుతన్నా డని తెలిపారు. పౌర స్వేచ్ఛను, ప్రజాస్వామిక హక్కులను కాపా డవలసిన రాజ్యాంగబద్ధ సంస్థలు మోడీ ప్రభుత్వానికి నిసిగ్గుగా ఊడిగం చేస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పైకి విరుద్ధ శక్తులుగా కనిపిస్తూనే తమ కపటనాటకాన్ని ఎన్నికల ముందట బాగా రక్తి కట్టిస్తున్నాయని ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాపాడే దఢమైన రాజ్యాంగ సంస్థలను నెలకొల్పా లన్నారు. నిజమైన ప్రజల ప్రత్యామ్నాయని నిర్మించాలని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని, ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.



చేసిన అభివృద్ధే మళ్లీ గెలిపిస్తుంది

- **ఎంపీటీసీ బందయ్య**

నవతెలంగాణ-కోట్‌పల్లి

చేసిన అభివృద్ధే మళ్లీ గెలిపిస్తుందని ఎంపీటీసీ బందయ్య అన్నారు. మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో వికారాబాద్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ గెలువు కోసం గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆనంద్ చేసిన అభివృద్దే మళ్లీ గెలిపిస్తుందని అందుకు ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మైబల్లి, నాయకులు పురుషోత్తం, ఫెరోజ్, నర్సింలు, ఉసెన్, రాజు, శ్రీను, రమేష్, నాయకులు తదితరులున్నారు.



ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపాలి

- **సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలి**
- **జపాల్ ఎంపీటీసీ లట్టుపల్లి చంద్రశేఖర్ రెడ్డి**

నవతెలంగాణ-మంచాల



ప్రతిఒక్కరూ సుత్తి, కొడవలి, నక్షత్రం, గుర్తుకు ఓటు వేసి ప్రశ్నించే గొంతుక సీపీఐ (ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీ పంపాలని జపాల్ ఎంపీటీసీ లట్టుపల్లి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని జపాల్ గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడితే నిధులు, నియామకాలు వస్తాయ ని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తే తమ జీవితాల్లో మార్పులు వస్తాయని ప్రజలు నమ్మి ఓటు వేస్తే, అధికారంలోకి వచ్చి న తరువాత సీఎం కేసీఆర్ మాటలు, హామీలు నీళ్ళ మూటలుగా మారాయ న్నారు. 15 ఏండ్లుగా ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యేగా ఉన్న మంచి రెడ్డి కిషన్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపా రు. అసెంబ్లీలో ప్రశ్నించే గొంతుక లేకపోవడం వల్లనే సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, నియోజకవర్గం అభివృద్ధి చెందలేదన్నారు. నియోజకవర్గ ప్రజలు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ప్రశ్నించే గొం తుక పగడాల యా దయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

దళిత బిడ్డల జీవితాల్లో వెలుగులు



- **బీఆర్ఎస్ యువనాయకులు అశోక్**

నవతెలంగాణ-వికారాబాద్‌రూరల్

దళిత బిడ్డల జీవితాల్లో వెలుగులు విరజిమ్మే రోజులు వస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ యువనాయకులు పి అశోక్ అన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలోని అన్ని దళిత కుటుంబాలకూ ఒకే విడతలో దళిత బంధు ఇస్తానని మాటిచ్చిన సీఎం కేసీఆర్‌కు కృత్జతలు తెలుపుతూ మీడియా సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ యువనాయకుడు పిఅశోక్ మాట్లాడుతూ.. దగాపడ్డ దళిత బిడ్డలకు వారి కుటుంబాల్లో కేసీఆర్ కాంతిరేకలు వెలిగించేదుకు ఒకే విడతలో దళిత బంధు ఇస్తామని హామీ ఇచ్చారు. కాబట్టి ఎమ్మెల్యే ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పి యాదగిరి, శ్రవణ్ కుమార్, అరుణ్ ప్రసాద్, పెద్ది అంజి, శేఖర్, విజయ్, అశోక్ పాల్గొన్నారు.

అపర భగీరథుడు సీఎం కేసీఆర్



- **బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకుందాం**
- **దోర్నాల్ సర్పంచ్ సుజాత వెంకటరామిరెడ్డి**

నవతెలంగాణ-ధారూరు

అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకుందామని దోర్నాల్ సర్పంచ్ సుజాత వెంకటరామిరెడ్డి అన్నారు. మండలం పరిధిలోని దోర్నాల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

చేవెళ్ల అభివృద్ధి చెందాలంటే మరొక్కసారి ప్రజలు ఆశీర్వదించాలి



నవతెలంగాణ-శంకర్పల్లి

చేవెళ్ల అభివృద్ధి చెందాలంటే మరొక్కసారి ప్రజలు ఆశీర్వదించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భా గంగా శనివారం మండలంలోని కొండకల్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. చేవెళ్ల ప్రజలు మరొకసారి కాలేయాదయ్యను ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే మూడోసారి చేవెల్లకు సేవ చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పతేపురం వెంకటరెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మండలాధ్యక్షుడు గోపాల్, మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పాపారావు, వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, పొద్దుటూరు గోవర్ధన్ రెడ్డి, శేరిగూడా సర్పంచ్ ఎం. సత్యనారాయణ, ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసీ సురేందర్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

అబద్దాల పాలన చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి



- జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఎఎస్ ఆకునూరి మరళీ

నవతెలంగాణ-మొయినాబాద్

అసమర్దత, అబద్దాల, అహంకారంతో పాటు మత విద్వేష, ఫాసిస్టు పాలన సాగిస్తున్న మోడీ సర్కారును, అవినీతి నియంతృత్వ కేసీఆర్ పాలనను ఓడించండని జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఎఎస్ ఆకునూరి మరళీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక, జాగో తెలంగాణ బస్సుయాత్ర 23వ రోజు శనివారం యాత్ర మొయినాబాద్, చేవేళ్ళల్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యా, వైద్యం నాశనం అయిందని నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. నిరుపేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు, కార్మికులకు కనీస వేతనాలు అందలేదన్నారు. రైతుబంధు రైతులు కానీ రైతులకు జేబులు నింపుతుందన్నారు. రాష్ట్రంలో దేశంలో దేశ సంపదను దోచుకుంటూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న మోడీ, కేసీఆర్ సర్కార్లను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రొపెసర్ లక్ష్మి నారయణ, ప్రొపెసర్ పద్మజా షా, నైతథ గొవర్ధన్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పిడిఎస్ యు రాష్ట అధ్యక్షులు మహేశ్ డిబిఎఫ్ రాష్ర కార్యదర్శి నాయకులు పులి కల్పన, సతీష్, కళాకారులహ, సంధ్య, సౌజన్య, గౌస్, బాలు, రాము, శివ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కారు జోరును ఎవరూ ఆపలేరు

- ఇబ్రహీంపట్నంలో గులాబీ గెలుపు ఖాయం
- బీఅర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేష్
- ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బహదూర్



నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ కారు గుర్తు కు ఓటు వేసి మంచి రెడ్డి కిషన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చీరాల రమేష్, కాట్రోత్ బహదూర్‌లు అన్నారు. శని వారం మండల కేంద్రంలో వారు మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి 15 ఏండ్లుగా ప్రభుత్వం నుంచి కోట్ల రూపాయల నిధులు తీసుకవచ్చి నియోజకవర్గంలో అనేక అభివృ ద్ధి పను లు చేశారన్నారు. రానున్న రోజుల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి మంచి రెడ్డి కిషన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

మరోసారి దీవించండి అభివృద్ధి చేసుకుందాం



- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్





నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

మీ ఆశీర్వాదంతో మొదటిసారి గెలిపించారు. గెలిచిన కాలం నుంచి మీ మధ్యనే ఉంటూ సేవ చేశా.. మరోసారి దీవించండి కావలసిన అభివృద్ధి చేసుకుందాం. వికారాబాద్ నియోజకవర్గ పరిధిలో నిమోమిన్‌పేట్ మండలం 'ఎన్కతల' గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించుకొని దేశంలోని అగ్రగామిగా నిలబెట్టి చూపించిన ఘనత కేసీఆర్ ఒక్కరిదేనని ఆయ నకు తెలంగాణ సమాజం రుణపడి ఉండాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న వికారాబాద్ నియోజకవర్గం నేడు అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. నమూనా ఈవీఎం బ్యాలెట్లో మొదటి గుర్తులో ఉన్న కారు గుర్తును గుర్తించుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు వెంకన్న చీమల్ దరి సర్పంచ్ నరసింహారెడ్డి, శనేశ్వర ఆలయ చైర్మన్ మహిపాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్, మాజీ సర్పంచులు ఎం.అనంతయ్య, శ్రీరాములు గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బీఆర్ఎస్ నేతల మృతి

- శోకసంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు
- రేపటి కేటీఆర్ పర్యటన రద్దు
- అంత్యక్రియలకు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హాజరు





నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం దామర్‌చెడ్ గ్రామానికి చెందిన ఇద్దరు బీఆర్ఎస్ ముఖ్యనేతలు పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతూ శనివారం ఉదయం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఘటన తాండూరు బీఆర్ఎస్‌లో విషాదం రేపింది. హైదరాబాద్‌లో ఉండే గ్రామ ఓటర్లను కలిసి బీఆర్ఎస్ ఓటు వేయాలని విజ్ఞప్తి చేసేందుకు తాండూరు నుంచి బీఆర్ఎస్ నేతలు తూఫాన్ వాహనంలో బయల్దేరారు. హైదరాబాద్ శివారులోని అజీజ్‌నగర్ వద్ద తుఫాన్ వాహనం రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు లక్ష్మయ్య(విశ్రాంత ఉద్యోగి), రమేష్‌లు అక్కడికక్కడే చనిపోయారు. గాయపడిన మరో 6 మందిని హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉంది. ఈ ఘటన తాండూరు బీఆర్ఎస్‌లో తీవ్ర విషాదం రేపింది. రోడ్డు ప్రమాదంపై తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బలమైన పార్టీ నేతలను కోల్పోయామని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ప్రకటించారు. గాయపడిన బీఆర్ఎస్ నాయకులకు హైదరాబాద్‌లో మెరుగైన వైద్యం అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చనిపోయిన ఇద్దరు బీఆర్ఎస్ నేతల అంత్యక్రియలు స్వగ్రామం బషీరాబాద్ మండలం దామర్‌చెడ్‌లో శనివారం రాత్రి నిర్వహించనున్నారు. ఆదివారం తాండూరులో తలపెట్టిన మంత్రి కేటీఆర్ రోడ్‌షోను బీఆర్ఎస్ రద్దు చేసుకుంది. పార్టీ శ్రేణులు దిగ్భ్రాంతిలో ఉన్నందున మంత్రి కేటీఆర్ ఎన్నికల ప్రచార రోడ్ షోను రద్దు చేసినట్లు పార్టీ నేతలు వెల్లడించారు.

నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

- గిరిజనుల అభ్యున్నతికి పనిచేస్తాం
- మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్దేముల్

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డిని మరోసారి గెలిపిస్తే గిరిజన తండాలను అభివృద్ధి చెందిన తండాలుగా తీర్చిదిద్దుతారని మండల బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం పెద్దేముల్ గ్రామపంచాయతీ అనుబంధ గిరిజన తండాలో మండలాధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డివై.నర్సింలు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రంగయ్య, మాజీ సర్పంచ్ కిషన్ రావు, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శుబ్లీ, పార్టీ సీనియర్ నేతలు నరేష్ రెడ్డి, పర్యాద రవికాంత్, పర్యాద ఉపేందర్, డివై.ప్రసాద్, కొండూరు మాణిక్యం తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ...నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, అందరి సమస్యలకు పరిష్కారం చూపుతూ, అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని గెలిపించాలని, ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంను చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కొండూరు మాణిక్యం, చందర్ నాయక్, నర్సింలు, సత్తార్‌ఖాన్, లక్ష్మణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజల్లో ఉండే వ్యక్తి ఆనంద్‌ను మరోసారి ఆశీర్వదించండి

- సబితా ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సబితా ఆనంద్





నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

నిరంతరం ప్రజల్లో ఉండే వ్యక్తి ఆనంద్‌ను మరోసారి ఆశీర్వదించండి అని సబితా ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సబితా ఆనంద్ అన్నారు. వికారాబాద్ నియోజకవర్గ పరిధిలోని మండలం పులుసు మామామిడి గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించిన వికారాబాద్ జిల్లా, బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ మెతుకు సబితా ఆనంద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ...మొదటి క్రమసంఖ్యలో ఉన్న కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మరొకసారి దీవించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వికారాబాద్ ఎంపీపీ చంద్రకళ, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కామాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





కాంగ్రెస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి

- చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి భీం భరత్

నవతెలంగాణ-చేవెళ్ల

హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తానని కాంగ్రెస్ చేవెళ్ల ఎమెల్యే అభ్యర్థి పామెన భీం భరత్ అన్నారు. శనివారం చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి, తమిళనాడు ఎంపీ విష్ణు ప్రసాద్, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, షాబాద్ దర్శన్ లతో కలిసి చేవెళ్ల మండల పరిధిలోని గొల్లగూడ, కేసారం, దామరగిద్ద, ఖానాపూర్ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణను కేసీఆర్ ప్రభుత్వం లూటీ చేసి, భ్రష్టు పట్టించారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణను కేసీఆర్ ప్రభుత్వం అధికారం అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా అనేక పథకాలు దోపిడి చేశారని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో వేల కోట్ల రూపాయలు లూటీ చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతి రేక విధానాలతో తెలంగాణ ప్రజలు విసుకు చెందారని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. భారత్ జోడో యాత్రతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడిందన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆరు గ్యారెంటీ పథకాలను తీసుకువచ్చిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్ కే రామస్వామి, ఎం ప్రభులింగం, సర్పంచులు బండారు శైలజా ఆగిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, రమేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, మండలాధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచులు దవల్ గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ నరసింహరెడ్డి, పెంటయ్య గౌడ్, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, డీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఓబీసీఎల్ ప్రెసిడెంట్ సూర్యాపేట శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మండల మహిళ ప్రధాన కార్యదర్శి సరిత, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు బల్వంత్ రెడ్డి, దుర్గ ప్రసాద్, ప్రభాకర్, పాండు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.





ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఇబ్రహీంపట్నంలో ప్రభుత్వ ఉద్యోగుల భారీ ర్యాలీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఆర్‌డీఓ జిల్లా అధికారి బాలరాజు తెలిపారు. ఈ మేరకు ఐకేపీ, డీఆర్‌డీఓ సంయుక్తంగా ఎంపీడీఓ వెంకటమ్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు ఇబ్రహీంపట్నంలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ నెల 30న జరిగిన ఎన్నికల్లో 100శాతం పోలింగ్ జరిగే విధంగా కృషి చేయాలన్నారు. కుల, మత తారతమ్యం లేకుండా భారత రాజ్యాంగం కల్పించిన సమాన హక్కు ఓటు హక్కు మాత్రమేనన్నారు. ఈ ఎన్నికల్లో తమకు నచ్చిన వారికి ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాచారం ఎంపీడీఓ విజయలక్ష్మి, ఏపీవో తిరుపతాచారీ, ఏపీఎం రవీందర్, మెప్మా అధికారి ఉన్నారు.

ఓట్ల కోసమే బీజేపీ మాదిగలను మోసం చేస్తుంది

- టీ ఎమ్మార్పీఎస్ బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు
- టీఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నందిగామ నర్సింహ్మా

నవతెలంగాణ-రాజేంద్రనగర్

ఓట్ల కోసం మరోసారి బీజేపీ మాదిగలను మోసం చేస్తుందని మందకృష్ణ మాదిగ చెప్పే మాటలు మాదిగలు నమ్మరని టీఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నందిగామ నర్సింహ్మా అన్నారు. రాజేంద్రనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాష్ గౌడ్ కు టీఎమ్మార్పీఎస్ పూర్తి మద్దతు తెలుపుతుందని ఆయన గెలుపు కోసం భారీ ఎత్తున ప్రచార నిర్వహిస్తామని ఆయన అన్నారు. శనివారం రాజేంద్రనగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి టి ఎమ్మార్పీఎస్ నాయకులు బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా నందిగామ నరసింహ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ చెప్పే మాటలను తెలంగాణలోని మాదిగలు నమ్మే పరిస్థితిలో లేరని బీజేపీ కేవలం ఓట్ల కోసమే మాదిగల మీద కపట ప్రేమ చూపిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 ఏండ్లుగా అధికారంలో ఉన్న మోడి వర్గీకరణ ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. మాదిగ ఓట్లు దండుకోడానికి మోడీ హైదరాబాద్‌లో భారీ సభ నిర్వహించారు, మంద కృష్ణ మాదిగకు ఎరవేసాడు అని ఆయన తెలిపారు. వర్గీకరణ చేస్తామంటూ హామీలు ఇచ్చాడు. మోడి మాటలు నమ్మే పరిస్థితిలో మాదిగలు లేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిగలకు సముచిత న్యాయం కల్పించారని అన్నారు. ముఖ్యమైన పదవుల్లో మాదిగలను కొనసాగించారు. ఉప ముఖ్యమంత్రి



పదవితో మొదలుకోని కీలక పదువులు ఇచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ బలపరచిన అభ్యర్థులను ఖచ్చితంగా భారీ మెజారిటీతో గెలిపించే బాధ్యత టీ ఎమ్మార్పీఎస్ తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్, రంగారెడ్డి జిల్లా టి ఎమ్మార్పీఎస్ అధ్యక్షురాలు లక్ష్మి , నందిగామ శాంతి కిరణ్, రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పలుగుచెరువు మహేష్, జాగృతి నాయకులు రగడంపల్లి శ్రవణ్ కుమార్, సీనియర్ నాయకులు జీవన్ దాస్, అనుముల జాన్ పాల్, ఎడ్లకాడి సూర్యం, దళిత నాయకులు మంగళారం శ్రీనివాస్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసరి రమేష్ కిరణ్ బర్ల తదితరులు పాల్గొన్నారు.



భారత రాజ్యాంగంపై అవగాహన కల్పించాలి

- ఇబ్రహీంపట్నం సివిల్ జడ్జీ శంకర్ శ్రీదేవి
- ఘనంగా జాతీయ లా,సంవిధాస్ దివాస్ దినోత్సవం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

భారత రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఇబ్రహీంపట్నం సివిల్ జడ్జీ శంకర్ శ్రీదేవి సూచించారు. ఇబ్రహీంపట్నం కోర్టు ఆవరణలో జాతీయ లా దినోత్సవం, సంవిధాన్ దివాస్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి వచ్చామన్నారు. ఈ తరుణంలో భారత రాజ్యాంగంలోని విధులు, విధానాలు, హక్కులపై ప్రజలకు వివరించాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి బద్దులుగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఏ నాగరాజ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్‌గౌడ్, న్యాయవాదులు మాదన్న, వెంకటేష్, జగన్, భాను, కుమార్ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ పత్రాలు ఇవ్వడం లేదని నిరసన



నవతెలంగాణ-చేవెళ్ల

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ పత్రాలు అందకపోవడంతో నిరసనకు దిగిన సంఘటన చేవెళ్లలో చోటు చేసుకుంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పలు మండలాలకు చెందిన ఉద్యోగులకు చేవెళ్లలో ఎన్నికల విధులు కేటాయించారు. వారికి స్థానికంగా ఉన్న ఓ ప్రయివేటు కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. వికారాబాద్, కొడంగల్, తాండూరు నియోజకవర్గాలకు చెందిన ఉద్యోగులు శిక్షణకు హాజరవగా వారికి పోస్టల్ బ్యాలెట్ పత్రాలు ఇవ్వాల్సి ఉండగా ఇక్కడికి రాలేదని అధికారులు సమాధానమిచ్చారు. సొంత నియోజకవర్గాల్లో అధికారులను అడిగితే ఎక్కడ విధులు నిర్వహిస్తే అక్కడే బ్యాలెట్ పత్రాలు ఇస్తారని చెబుతున్నారని ఉద్యోగులు వాపోయారు. ప్రజలంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించే తమకే ఓటు హక్కు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్యోగుల ఆందోళనతో శిక్షణ తరగతులు నిర్వహించే కళాశాల వద్ద గందరగోళం నెలకొంది. తమకు పోస్టల్ బ్యాలెట్ ఇవ్వకపోతే ఎన్నికల విధులు బహిష్కరిస్తామని ఉద్యోగులు హెచ్చరించారు. విషయాన్ని అక్కడి సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఆగమేఘాల మీద వారికి పోస్టల్ బ్యాలెట్లు అందజేశారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది.

అబద్దాల పాలన చేస్తున్న బీఅర్ఎస్, బీజేపీలను ఓడించండి

- జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఎఎస్ ఆకునూరి మరళి



నవతెలంగాణ-చేవెళ్ల

అసమర్దత, అబద్దాల, అహంకారంతో పాటు మత విద్వేష, ఫాసిస్టు పాలన సాగిస్తున్న మోడీ సర్కారును, అవినీతి నియంతృత్వ కేసీఆర్ పాలనను ఓడించాలని పిలుపునిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక, జాగో తెలంగాణ బస్సుయాత్ర 23 వ రోజు శనివారం యాత్ర చేవెళ్ల మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా సభలలో జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విశ్రాంత ఐఎఎస్ ఆకునూరి మురళి మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వేలకోట్ల కుంభకోణాలతో కేసీఆర్ కుటుంబం తన్నుకుపోయిందని ఆరోపించారు. కాలేశ్వరం ప్రాజెక్టు మిషన్ భగీరథ పేరిట అడ్డు అదుపులేని అవినీతి జరిగిందన్నారు. అవినీతి ఫలితంగానే ప్రాజెక్టు కుంగుబాటుకు గురైందన్నారు. నిరుపేదలకు ఇల్లు, ఇండ్ల స్థలాలు, కార్మికులకు కనీస వేతనాలు అందలేదన్నారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న మోడీ, కేసీఆర్ ప్రభుత్వాలను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ లక్ష్మి నారయణ, ప్రొఫెసర్ పద్మజా షా, నైతథ గొవర్దన్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, పిడిఎస్‌యు రాష్ట అధ్యక్షులు మహేశ్, డిబిఎఫ్ రాష్ర కార్యదర్శి నాయకులు మహేందర్, పులి కల్పన, సతీష్, కళాకారులహ, సంధ్య, సౌజన్య, గౌస్, బాలు, రాము, శివ, వినయ్, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా కార్యదర్శి రాజేష్, డివిజన్ నాయకులు, బొజ్జి శ్రీకాంత్ న్యాలట అశోక్, మండల నాయకులు శ్రీనివాస్, రమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ (ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించండి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి

నవతెలంగాణ-తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాటం చేస్తున్న ఎర్రజెండా సీపీఐ (ఎం) పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్యకు కార్మికుల మద్దతు ఉంటుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.జయలక్ష్మి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్‌లు తెలిపారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపల్ ప్రాంతంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్స్, ఆశావర్కర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు, మున్సిపల్ కార్మికులు మరియు భవన నిర్మాణ తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను ప్రత్యక్షంగా కలిసి సీపీఐ (ఎం)ను బలపరచాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమాలకు సీపీఐ(ఎం) బాసటగా నిలుస్తున్న విషయం కార్మికులు గుర్తించాలని అన్నారు. ఇటీవల కాలంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఆశాలు, అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, సెకండ్ ఏఎన్ఎంలు.. ఇలా అనేక రంగాల కార్మికులు వారి హక్కుల సాధన కోసం జరిపిన సమ్మెలు, ఉద్యమాల్లో సీపీఐ(ఎం) ప్రత్యక్షంగా పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచిందని అన్నారు. అసెంబ్లీలో కార్మికుల పక్షాన మాట్లాడే ఎమ్మెల్యేలు ఒక్కరూ కూడా లేరన్నారని, అందుకోసం ప్రజా సమస్యల మీద కార్మిక సమస్యల మీద గొంతు ఎత్తి ప్రశ్నించే సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలని కోరారు.





కమ్యూనిస్టు పోరాటాలతోనే పేదలకు భూములు

- పేదల భూములను మింగేసిన భూ బకాసురులు
- భూ కబ్జాలకే పరిమితమైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే
- సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు
- చిన్న తుండ్లలో బహిరంగ సభ

నవతెలంగాణ-యాచారం

కమ్యూనిస్టులు చేసిన పోరాటాలతోనే బడుగు, బలహీన వర్గాలకు భూములు దక్కాయని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని చిన్న తుండ్లలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార బహిరంగ సభ నిర్వహించారు. అంతకు ముందు గ్రామ శాఖ రాఘవులుకు ఘన స్వాగతం పలికింది. గ్రామాల్లో ప్రచారం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాఘవులు మాట్లాడారు. ఆనాడు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ కృష్ణమూర్తి భూస్వాములకు, వ్యతిరేకంగా పోరాడి ఎంతోమంది పేదలకు భూమిని పంచిపెట్టారని తెలిపారు. వెట్టిచాకిరి నశించాలని, దున్నేవాడికి భూమి కావాలనే నినాదంతో పార్టీ బడుగు, బలహీన వర్గాల పేదలకు భూములను పంచిపెట్టిందని చెప్పారు. పార్టీ చేసిన పోరాటాలతోనే ఈరోజు ప్రజలంతా భూములు దక్కాయని గుర్తు చేశారు. అదే భూములను ఇబ్రహీంపట్నం ప్రాంతంలో రియల్ ఎస్టేట్ పేరుతో భూ బకాసురులు మింగేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎక్కడ ప్రభుత్వం భూమి కనిపించిన, ఖాళీ భూములపై కన్నేసి అప్పనంగా కబ్జా చేశారని మండిపడ్డారు. పేదల భూములను కాజేసే వేలకోట్లకు స్థానిక ఎమ్మెల్యే ఎదిగారని వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి వ్యాపారమే తప్పా ఏనాడూ పేదల సమస్యలను పట్టించుకోలేదన్నారు. బీజేపీ మతం పేరుతో ఉన్మాదం సృష్టిస్తోందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నిత్యవసరాల ధరలను పెంచి పేదలను నడ్డి విరిచిందని చెప్పారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కూడా అదే తీరును అవలంభిస్తున్నాడని అన్నారు. ఈ రెండు పార్టీలు కార్పొరేటు శక్తులకు కొమ్ముకాస్తూ పేదల సంక్షేమాన్ని విస్మరించారని అన్నారు. అందుకే తెలంగాణ సమాజమంతా బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఓటు అడిగే హక్కు బీజేపీకి లేదన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కమ్యూనిస్టులకు పోరాట చరిత్ర ఉందన్నారు. ఆ పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాన్‌వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.భూపాల్, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.మధుసూదన్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక రామచందర్, కందుకూరి జగన్, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యుడు పి. అంజయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, ఎంజె వినోద్ కుమార్, అమీర్పేట మల్లేష్, శ్రీమన్నారాయణ, సర్పంచులు దంతుక పెద్దయ్య, మండల బాశయ్య, లాయర్ అరుణ్‌కుమార్, మస్కు అరుణ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లకు సిద్ధం

- సమర్థవంతంగా పూర్తి చేస్తాం
- నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు
- సజావుగా జరిగేందుకు అభ్యర్థులు సహకరించాలి
- ఇబ్రహీంపట్నం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి



ఈ నెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఏర్పాటు సిద్ధం చేసినట్టు ఇబ్రహీంపట్నం డివిజన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి తెలిపారు. నిష్పక్షపాతంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. సజావుగా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అభ్యర్థులు సహకరించాలని కోరారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఆయన నవతెలంగాణతో మాట్లాడారు.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

నవతెలంగాణ : నియోజకవర్గంలో ఎంత మంది ఓటర్లున్నారు?

ఆర్ఓ : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మొత్తం 343 పోలీంగ్ స్టేషన్ల పరిధిలో 3,27,583 మంది ఓటర్లున్నారు. వీరిలో 1,65,760 మంది పురుషులు, 1,51,786 మంది మహిళలున్నారు. వీటిలో 37మంది థర్డ్ జండర్స్ ఉన్నారు. 55 మంది సర్వీస్ ఓటర్లున్నారు. 138 ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న పోలీంగ్ కేంద్రాల్లో 136 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించాం. ప్రతి 1500 దాటిన ఓటర్లకు అదనంగా మరో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఇంతకు ముందు 319 పోలింగ్ కేంద్రాలు మాత్రమే ఉండగా 24 కేంద్రాలు పెంచాం.

నవతెలంగాణ: సమస్యాత్మక కేంద్రాల్లో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

ఆర్ఓ : సమస్యాత్మక కేంద్రాల వద్ద గట్టీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం. అక్కడ వందశాతం వెబ్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం. పోలింగ్ కేంద్రంతో పాటూ, పోలింగ్ కేంద్రాల బయట కూడా ఏర్పాటు చేస్తున్నాం. నేరుగా కేంద్ర ఎన్నికల కమిషన్ పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుంది. మొత్తంగా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం.

నవతెలంగాణ : మహిళా పోలింగ్ కేంద్రాలు, మోడల్ కేంద్రాలున్నాయా?

ఆర్ఓ : ప్రత్యేకంగా 5 మహిళా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. యాచారం, చిత్తాపూర్, రాయపోలు, మునగనూరు, కుంట్లూర్ పోలింగ్ కేంద్రాలను పూర్తిగా మహిళా ఎన్నికల సిబ్బందితోనే ఏర్పాటు చేస్తున్నాం. అదే విధంగా లోయపల్లిలో వికలాంగులకు కేంద్రాన్ని ఏర్పాటు చేశాం.

నవతెలంగాణ : ఎన్నికల్లో సీసీ కెమెరాల వివరాలు?

ఆర్ఓ : అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నాం. 205 కేంద్రాల్లో లైవ్ వెబ్ కెమెరాలను ఏర్పాటు చేస్తుండగా, 38 కేంద్రాల బయట సైతం కెమెరాలను ఏర్పాటు చేసి కవర్ చేస్తున్నాం. మొత్తంగా 60శాతం కెమెరాలను ఈ ఎన్నికల్లో ఉపయోగిస్తున్నాం. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నాం. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం.

నవతెలంగాణ : మోడల్ కేంద్రాల వివరాలు?

ఆర్ఓ : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో ఐదు మోడల్ కేంద్రాలను గుర్తించాం. తక్కళ్లపల్లి, ఇబ్రహీంపట్నంలోని వాసవి భవన్, మంచాల మండల కేంద్రం, నాగన్‌పల్లి, అబ్దుల్లాపూర్మెట్‌లో మోడల్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఓటరుని ఆకర్షణీయంగా ఏర్పాటు చేయనున్నాం. ఈ కేంద్రాల్లో సకల వసతులు కల్పించనున్నాం. ఈ కేంద్రాలకు వచ్చే ఓటర్లను స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని వంద శాతం పోలింగ్ లక్ష్యంగా పని చేస్తున్నాం.

నవతెలంగాణ : ఎన్నికల్లో డబ్బు, మద్యం, బంగారు అభరణాలు సీజ్ చేసిన వివరాలు?

ఆర్ఓ : ఈ ఎన్నికల నేపథ్యంలో 462 డబ్బు, బంగారు, వెండి, లిక్కర్ స్వాధీనానికి సంబంధించిన కేసులు నమోదయ్యాయి. మొత్తంగా రూ.11 కోట్ల 72, 31,618 విలువ ఉంటుంది. వీటిలో 90 కేసుల్లో రూ.5 కోట్ల 12 లక్షల 22,849 నగదును స్వాధీనం చేసుకున్నాం. మద్యానికి సంబంధించి 345 కేసులు నమోదు కాగా వాటి విలువ రూ.2,12,84,878, గంజాయి, డ్రగ్స్ సంబంధించినవి 15 కేసులు కాగా వాటి విలువ రూ.1,17,78,375, బంగారం ఏడు కేసులు నమోదు కాగా రూ.2,77,72,190, వెండి ఒక కేసు నమోదు కాగా రూ.18,144, ఇక ఎన్నికల్లో ఉచితాలు అందజేసేందుకు సిద్ధం చేసిన260 మొబైల్స్,17 స్పీకర్స్, 2449 సారీస్, 150 బెడ్ షీట్స్, బ్లాకెట్స్‌కు సంబంధించిన ఉన్నాయి. వీటి విలువ రూ.51,55,182 సీజ్ చేయడం జరిగింది.

నవతెలంగాణ : ఓటర్ల నిష్పత్తి ఏ విధంగా ఉంది.

ఆర్ఓ : ఈ ఎన్నికల్లో ఓటర్లలో 1000 మంది పురుష ఓటర్లకు గాను 976మంది మహిళ ఓటర్లున్నారు. రంగాల వారీగా చూసుకుంటే మొత్తం 327,583 ఓటర్లలో 3,568 మంది సీనియర్ సిటిజన్స్ ఓటర్లు, 12,757 మంది యువ ఓటర్లున్నారు. ఇక 7322 మంది వికలాంగ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

నవతెలంగాణ : ఎన్నికల విధుల్లో వివిధ రకాల టీములు వివరాలు?

ఆర్ఓ : ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు 7ఎంసీసీ బృందాలు, 8 ఎఫ్ఎస్‌టీ బృందాలు, 10ఎస్ఎస్‌టీ బృందాలు,2 వీఎస్‌టీ బృందాలు, అకౌంట్స్ టీం, అసిస్టెంట్ ఎక్స్‌పెండేచర్, వీవీటీ టీములను ఒకటి చొప్పున ఏర్పాటు చేశాం.

నవతెలంగాణ : ఓటరు స్లిప్పుల పంపిణీ ఎలా సాగుతోంది?

ఆర్ఓ : 95శాతం ఓటర్ల స్లిప్పులను పంపిణీ చేయడం జరిగింది. మిగతా ఐదు శాతాన్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. ఓటరు తమ పోలింగ్ కేంద్రం ఎక్కడుందో గుర్తించే విధంగా ఈ స్లిప్పులు ఎంతో దోహదం చేస్తాయి. పోలింగ్ కేంద్రానికి నేరుగా వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.

నవతెలంగాణ : పోస్టల్ బ్యాలెట్ వివరాలు?

ఆర్ఓ : జిల్లా వ్యాప్తంగా ఈ నియోజవర్గానికి సంబంధించిన 960 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. 444 మంది వేరే జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు. వారందరికీ పోస్టల్ బ్యాలెట్స్ పంపించడం జరిగింది. వీరే కాకుండా 408 మంది డ్రైవర్లు, కెమెరామెన్లు, ఇతర సిబ్బంది సైతం ఎన్నికల విధుల్లో ఉండనున్నారు. వీరిలో 108 మంది ఇప్పటికే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిగిలిన వారికి సైతం ఓటు హక్కు వినియోగించుకునే వీలు కల్పిస్తాం.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను నమ్మొద్దు

- ఎన్నికలప్పుడే మేనిఫెస్టోలు, అధికారం వచ్చాక మరిచి పోతారు
- కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపి తేనే ప్రజా సమస్యలు పరిష్కారం..
- ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి పగడాల యాదయ్య ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలి
- ఇబ్రహీం పట్నంలో ఎర్ర జెండా ఎగరడం ఖాయం
- భూములు పంచిన చరిత్ర సీపీఐ(ఎం)దే

సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బి వి.రాఘవులు





నవతెలంగాణ- మంచాల

కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపితే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రతి ఒక్కరు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ఎర్ర జెండా ముద్దు బిడ్డ పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీ తో గెలిపించి అసెంబ్లీ పంపాలని సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు ప్రజలను కోరారు. శని వారం రాత్రి మండల పరిధిలోని లోయ పల్లి గ్రామంలో సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచార సభ జరిగింది. ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను నమ్మొద్దని ఎన్నికలప్పుడే మేనిఫెస్టోలను విడుదల చేసి అధికారంలోకి వచ్చాక అమలు చేయ కుండా బడా బాబులకు ఉపయోగ పడే చట్టాలను అమలు చేస్తారన్నారు. అంతేగాక డబ్బులతో, మద్యంతో ఓట్లను కొనాలని చూస్తున్నారన్నారు. గత 15 సంవత్సరాలుగా మంచి రెడ్డి కిషన్ రెడ్డిని యోజకవర్గ అభివృద్ధికి ఆటంకంగా మారితే, మల్ రెడ్డి రంగారెడ్డి 5 సంవత్సరాలకు ఒకసారి వచ్చి ఎప్పుడు ఏ గుర్తుతో వస్తాడో అతనికే తెలియదని అన్నారు. ప్రజలను దోచుకోవడం లో ఇద్దరు ఒక్కటే అన్నారు. ముఖ్యంగా ఇబ్రాహీం పట్నం నియోజక వర్గంలో నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలం నుండి నేటి వరకు భూములు పంచిన చరిత్ర ఎర్ర జెండాదే నని, గతం లో ఇబ్రాహీం పట్నం లో సీపీఐ(ఎం)ఎమ్మెల్యేలు కొండి గారి రాములు, మస్కు నర్సింహలు ఉన్నపుడే అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని, స్కూల్స్, గ్రామ పంచాయితీ భవనాలు, మహిళ భవనాలు, విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ భూములను పేద ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అసెంబ్లీలో ప్రజా సమస్యల పై, నియోజక వర్గ అభివృద్ధి,ప్రభుత్వ భూములకు పట్టాలు మొదలుగు సమస్యల చర్చ జరగాలన్న, సమస్యల పరిష్కారంపై చర్చ జరగాలన్న అసెంబ్లీలో కమ్యూనిస్టులు ఉండాల్సిందేనన్నారు. ప్రతి ఒక్కరు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి ఎర్ర జెండా ముద్దు బిడ్డ పోరాటాల సారథి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీ తో గెలిపించి అసెంబ్లీ పంపాలని కోరారు. కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ,గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్మ నాయక్, సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య, మండల కార్యదర్శి నాగిల్ల శ్యామ్ సుందర్, జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కే.కవిత,ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.శంకర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలీవేరు రాజు, మహిళ సంఘం జిల్లా కార్యదర్శి సుమలత, గ్రామ శాఖ కార్యదర్శులు ఎం.వెంకటయ్య, ఏ.వెంకటయ్య, ఎస్ మహేష్, కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బి.సుధాకర్, మాజీ ఉప సర్పంచ్ బి.జానీ,వార్డు సభ్యులు వెంకట య్య తదితరులు ఉన్నారు.

'పదవి మీద ఆశతో కాదు ప్రజాసేవకు వస్తున్నా..'





నవతెలంగాణ- మొయినాబాద్

రాష్ట్రంలో కల్వకుంట్ల నియోజకవర్గంలో కాలే యాదయ్య కుటుంబ పాలన నుండి రాష్ట్రాన్ని నియోజకవర్గాన్ని కాపాడాలని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీమ్ భరత్ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని సజ్జన్ పల్లి, చిన్న షాపూర్ గ్రామాలలో పర్యటించి చేతి గుర్తుకు ఓటెయ్యాలని అన్నారు. అభ్యర్థి బీమ్ భరత్‌కు గ్రామాల ప్రజలు హారతించి బ్రహ్మరథం పడుతు ఆహ్వానించారు చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బీమ్ భరత్ మాట్లాడుతూ.. పదవి మీద ఆశతో కాదు ప్రజా సేవకై వస్తున్నానని అన్నారు. నియోజకవర్గ ప్రజలు తన కుటుంబ సభ్యులుగా తనకు ఓటు వేసి ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న బీఆర్ఎస్‌కు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అది ఆపడం ఎవరి తరమూ కాదన్నారు. షాబాద్ దర్శన్ మాట్లాడుతూ కాలే యాదయ్య రత్నం నియోజకవర్గం దోచుకోవడమే తప్ప చేసింది ఏమీ లేదన్నారు. భీమ్ భరత్ పదవులకు ఆశపడి రావడంలేదని ప్రజాసేవకే వస్తున్నాడన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించి సోనియమ్మ రుణం తీర్చుకుందామన్నారు. చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. చిన్న షాపూర్‌లో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భీమ్ భరత్ చేతుల మీదుగా భారీ సంఖ్యలో చేరికలు జరిగాయి. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌కు కార్యకర్త వెన్నెముకలా పని చేయండి

- పార్టీ మీకు అండగా ఉంటుంది
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి



నవతెలంగాణ-ధారూరు

మండల పరిధిలోని మోమిన్ కుర్దు రాజాపూర్ గ్రామాలలో ఈయన పర్యటించారు. కార్యకర్తలతో మాట్లాడుతూ..అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పని చేయాలని మీకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి అన్నారు గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశంలోఆయన మాట్లాడుతూ వికారాబాద్ లో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని ఎక్కడ కూడా కార్యకర్తలు అలసత్వం ప్రదర్శించకుండా ప్రజల్లో కాంగ్రెస్ ప్రకటించిన హామీలను తీసుకెళ్లాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి మాజీ పిఏసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి సీనియర్ నాయకులు యూనిస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

పందుగుల లక్ష్మయ్య గౌడ్ మృతి సీపీఐ(ఎం)కు తీరని లోటు

- పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్
- ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-యాచారం

గుండెపోటుతో పార్టీ సభ్యుడు పందుగుల లక్ష్మయ్య గౌడ్ మృతి చెందడం సీపీఐ(ఎం)కు తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని గున్‌గల్‌లో ఆయన గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల సీపీఐ(ఎం) నాయకులు ఆయన భౌతిక కాయానికి పూల మాలతో నివాళులర్పించారు. అనం తరం వారి కుటుంబానికి సీపీఐ(ఎం) నాయకులు ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. మధుసూదన్ రెడ్డి మాట్లాడు తూ ఆయన సీపీఐ(ఎం) అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. గుండెపోటుతో ఆయన చాలా బాధాకరమైన ఆవేదన వెలిబుచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యవర్గ సభ్యుడు బి మధుసూదన్ రెడ్డి, మండల కార్యదర్శి అలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యుడు పి అంజయ్య, సర్పంచి దంతుక పెద్దయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ -తాండూర్ రూరల్

తాండూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన వెంకటప్ప మున్సిపల్ కార్మికుడు శుక్రవారం మృతి చెందిన విషయం తెలుసుకొని తాండూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు. చంద్రశేఖర్ గౌడ్ వారి అంత్యక్రియలకు రూ. 10 వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రఘు.యువకులు బాధ్యత కుటుంబ సభ్యులు ఉన్నారు.

మండలంలో బీఎస్పీ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-ధారూరు

బీఎస్పీ వికారాబాద్ నియోజకవర్గం బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లకాడి క్రాంతి కుమార్ మండలంలో సుడిగాలి పర్యటన ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి 10 సంవత్సరాలు అధికారం కట్టగడితే దోచుకున్నరే తప్ప ప్రజలకు ఏం చేసింది లేదన్నారు. చింతకుంట, చింతకుంట తండా, ఎబ్బనూరు,డి. కే తండా, దోర్నాల్, గ్రామాలలో పర్యటించి బీఎస్పి పార్టీని గడపగడపకు ప్రచారం చేశారు. కార్యక్రమంలో మైనార్టీ కన్వీనర్ సయ్యద్,మహిళా కన్వీనర్ సువర్ణ,వికారాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు ఇంటెనుక అరుణ్, వికారాబాద్ అసెంబ్లీ సెక్రటరీ యాదయ్య, ధారూర్ మండల్ అధ్యక్షులు ఆదర్శ్, ఉపాధ్యక్షులు శ్యామ్, అశోక్,మరియు ఆయా మండల అధ్యక్షులు, ఎస్ఎస్‌యు టీం తదితరలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం



- కొత్తూరు మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం
- ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



నవతెలంగాణ -కొత్తూరు

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని షాద్నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన కొత్తూరు మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ నాయకులు ఆయనకు గజమాలతో స్వాగతం పలికారు. మహిళలు విజయం వరించాలని మంగళహారతిపట్టి తిలకం ది ద్దారు. ముందుగా ఫాతిమా చర్చిలో ప్రార్థనలు చేసిన అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. ఫాతిమాపూర్, స్టేషన్‌తిమ్మాపూర్, తిమ్మాపూర్, కొత్తూరులలో ఆయన ప్రధాన వీధుల గుండా కలియతీరుగుతూ ఓటర్లను కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరే ఇతర రాష్ట్రాలలో అమలు కావడం లేదని తెలిపారు. తెలంగాణ ఏర్పాటు అయితే భూముల ధరలు తగ్గుతాయని కరెంటు ఉండదని ఆంధ్ర పాలకులు విషప్రచారాన్ని నిర్వహించారన్నారు. రాష్ట్ర ఏర్పడిన అనంతరం కొద్ది రోజుల్లోనే రాష్ట్రం విభిన్న రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకు పోయిందని తెలిపారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జీ ఉప్పల్ ఎమ్మెల్యే నేతి సుభాష్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు చింతకింది చంద్రకళ రాజేందర్ గౌడ్, కోస్గి శ్రీనివాస్, ప్రసన్నలత యాదయ్య, పీర్లగూడెం మాధవి గోపాల్ గౌడ్, మాదారం నరసింహ గౌడ్, సోమ్లా నాయక్, నాయకులు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణ, నాగర్కుంట నవీన్ రెడ్డి, జగన్మో హన్‌రెడ్డి, వడ్డే బాలయ్య, క్రాంతి రెడ్డి, మైసగళ్ల రమేష్, నేనావత్ గోపాల్ నా యక్, జోగు బాలరాజు, జంగ గళ్ళ శివకుమార్, మాధవ రెడ్డి, రేనట్ల దేవేందర్ గౌడ్, కర్రోళ్ల లక్ష్మయ్య, రవినాయక్, రాజశేఖర్, ఆంజనేయులు గౌడ్, రాఘవేందర్ యాదవ్, సిటీ కేబుల్ వెంకటేష్, సర్పంచులు సత్తయ్య, కాట్నా రాజు, అజయ్ నాయక్, రవినాయక్ తదితరులు ఉన్నారు.

చదువుతోపాటు క్రమశిక్షణ అవసరం



స్వయం పరిపాలన దినోత్సవంలో సర్పంచ్ ప్రభాకర్

నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని కొత్లపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. సర్పంచ్ ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు శశికళలు మాట్లాడుతూ.. నేటి సమాజంలో విద్యకు ఉన్న ప్రాముఖ్యత దేనికి లేదని విద్యార్థులు చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత చదువులు చదువుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ఎంతో అవసరమని స్వయం పరిపాలన దినోత్సవంతో విద్యార్థులకు ఉపాధ్యాయుల బాధ్యతలు తెలిసి వస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ఉపాధ్యాయులు రాజేందర్ పాఠశాలల ఎస్ఎంసి చైర్మన్‌లు భూమయ్య, పాపయ్య, పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, మచ్చేందర్, నాగలక్ష్మి, మంజుల, రాములు, గఫర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



నవతెలంగాణ-ధారూరు

ధారూర్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌లో కాంగ్రెస్, బీజేపీల నుండి నాయకులు, కార్యకర్తలులను వీడి బీఆర్ఎస్‌లో పెద్దఎత్తున చేరుతున్నారు. శనివారం మండల పరిధిలోని ఎబ్బానూర్, నాగారం, కుమ్మరిపల్లి గ్రామాల్లోని బీజేపీ, కాంగ్రెస్‌లకు చెందిన నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పార్టీలో చేరారు. ఎబ్బనూర్ గ్రామం నుండి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఉపసర్పంచ్, బీజేపీ సీనియర్ నాయకుడు బోడ ఆనందం, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బేగరి సత్యనారాయణ రావు, రాజశేఖర్ రెడ్డిలు నాగారం, కుమ్మరిపల్లి గ్రామాల నుండి పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ ఓబ్యా నాయక్, మల్లేష్ గౌడ్, నరేష్ గౌడ్, అభిషేక్, షేక్ సలీం, ఎం.వెంకటేశం, అరుణ్ నాయక్ పవన్ నాయక్, బాబునాయక్, మంగలి అనిల్, బాబ్బు నాయక్, అరుణ్‌నాయక్ రాహుల్‌నాయక్, చాకలి బంద య్యా, మున్నూరు చంద్ర కాంత్, మోహన్ నాయక్ రాజు నాయక్, ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఇబ్బందులు బీఆర్ఎస్ నాయకుడు దివాకర్ రెడ్డి, వంశీ గౌడ్, మైనార్టీ నాయకుడు షకూర్ తదితరులు పాల్గొన్నారు.

'కారు గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధి సాధిద్దాం'



నవతెలంగాణ-తాండూర్ రూరల్

కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని సాధిద్దామని సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు అంతారం సర్పంచ్ రాములు అన్నారు. శనివారం తాండూరు మండలం ఖాంజాపూర్ సర్పంచ్ లలిత, గ్రామ అధ్యక్షులు మహేందర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటేయాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి రోహిత్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ యువ నాయకులు మహిళలు పాల్గొన్నారు.



మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో శనివారం అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు శ్రమదానం చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. **నవతెలంగాణ-కుల్కచర్ల**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజల మొగ్గు కాంగ్రెస్ వైపే

- కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజక వర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం నియోజక వర్గ ప్రజలు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారని, ప్రజలు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచి రెడ్డి కిషన్ రెడ్డిని ఇంటికి పంపడం, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని అసెంబ్లీకి పంపడం ఖాయమన్నారు. శనివారం మండల పరిధిలోని ఆరుట్లలో కాంగ్రెస్ అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..తెలంగాణను అభివృద్ధి చేయడంలో సీఎం కేసీఆర్, 15 ఏండ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. మరో మారు మోసం చేయడానికి అవకాశం ఇవ్వాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని, కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వే సి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని



అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మాదగొని జంగయ్య గౌడ్, ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షులు రావుల బాషా, నాయకులు చిమర్ల క్రాంతి కుమార్ తదితరులున్నారు.

భీంభరత్ పై తప్పుడు కథనాల సృష్టికర్త ఎమ్మెల్యే యాదయ్యనే

- చేవెళ్లలో భీంభరత్ విజయాన్ని ఎవరూ ఆపలేరు
- టీపీసీసీ ప్రధానకార్యదర్శి మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ-షాబాద్

ఓటమి భయంతోనే భీంభరత్‌పై తప్పుడు కథనాలను సష్టిస్తున్నది ఎమ్మెల్యే యాదయ్యనే అని టీపీసీసీ ప్రధానకార్యదర్శి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పీసీసీ కార్యదర్శి రాంరెడ్డి, డీసీసీ ప్రధానకార్యదర్శి భార్గవరామ్‌లతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ.... రోజు రోజుకు నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఎమ్మెల్యే యాదయ్య తన అనుచరులతో కలిసి కుట్రలకు తెరలేపారన్నారు. భీంభరత్‌కు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు అంటించిన వారిపై స్థానిక ఇన్స్పెక్టర్ యాదయ్య నామమాత్రంగా బైండోవర్ చేసి చేతులు దులుపుకున్నారన్నారు. పోస్టర్లు అంటించి వారు జడ్పీటీసీతో కలిసి యాదయ్యకు మద్దతుగా బీఆర్ఎస్‌కు ప్రచారం చేస్తున్నారన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో భీంభరత్ టఫ్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామానా కళా బృందాలచే ప్రత్యేక రాష్ట్రం కోసం తనవంతు కృషిచేశాడు. సోషల్ మీడియాలో భీంభరత్పై తప్పుడు ప్రచారం చేస్తున్న ఏడుగురిపై ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, మల్లేష్, మాజీ సర్పంచులు యాదగిరి, సత్యనారాయణ, రవీంద్రనాయక్, బుచ్చయ్య, చెన్నయ్య, పెంటయ్య, సత్తయ్య, సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్, జాకీర్, నర్సింహులు, రషీద్పటేల్, అక్తర్పాష, నాయకులు రాహుల్, కిషోర్నాయక్, మాణ్యికం, రఘు, అంజనేయలుగౌడ్, వెంకట్రెడ్డి, రవీందర్రెడ్డి, సుభాష్రెడ్డి, నర్సింహులు, యాదయ్య తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి లక్ష్యంగా ఐటి దాడులు

- ఏక కాలంలో రోహిత్ రెడ్డి సన్నిహితులు, స్నేహితులు, బంధువుల ఇండ్లలో ఐటీ దాడులు
- కొనసాగుతున్న ఐటీ సోదాలు
- అదుపులోకి ఒక స్నేహితుడు
- భారీగా పట్టుబడిన నగదు

నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి లక్ష్యంగా అధికారులు ఏకకాలంలో 25 ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం. రెండు తెలుగు రాష్ట్రాలలోని పైలెట్ సన్నిహితుల, స్నేహితుల బంధువుల ఇళ్లలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. రోహిత్ రెడ్డి, వారికి సంబంధించిన వారి ఇండ్లలో ఇళ్లు..కార్యాలయాలు..సంస్థలపై ఐటి అధికారులు ముప్పేట దాడి చేసి సోదాలు నిర్వహించినట్లు తెలుస్తుంది. శనివారం ఉదయం 5 గంటల 30 నిమిషాల నుంచి ఐటీ అధికారులు సోదాలు ప్రారంభించినట్లు సమాచారం పట్టణంలోని శ్రీ దుర్గా గ్రాండ్యూర్‌లో తనిఖీలు చేశారు. అక్కడ బసచేసిన వ్యక్తి నుంచి నగదు గుర్తింపు చేసినట్లు తెలుస్తుంది. అధికార పార్టీకి నేతతో సంబంధాలపై ఆరా జిల్లాలో ఐటీ అధికారుల దాడులు చేపట్టారు. హైదరాబాద్ రోడ్డు మార్గంలోని శ్రీ దుర్గా గ్రాండ్యూర్ బార్ అండ్ రెస్టారెంట్లో ఐటీ అధికారులు దాడులు నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన కింగ్స్ గ్రూప్స్ అనే వ్యాపార సంస్థలో భాగస్వామిగా ఉన్న ఓ వ్యక్తి దుర్గా గ్రాండ్యూర్‌లోని ఓ గదిలో బస చేస్తున్నట్లు సమాచారం. అన్ని సోదాల అనంతరం అతని వద్ద నుంచి రూ. లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది. తాండూరులో అధికారుల దాడులు ఎన్నికల సమయాల్లో రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

కలిసికట్టుగా పని చేద్దాం కారు గుర్తుకు ఓటేద్దాం





- మా మద్దతు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డికే
- కె..జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్

నవతెలంగాణ-తాండూర్ రూరల్

కలిసికట్టుగా పని చేద్దాం. కారు గుర్తుకు ఓటు వేద్దామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్ (సుశీల్ కుమార్ గౌడ్) అన్నారు. శనివారం తాండూరు మండలంలోని గౌతపూర్ గ్రామ శివారులో వెలసిన. భవాని ఫంక్షన్ హాల్‌లో తాండూరు నియోజకవర్గంలోని తాండూరు, పెద్దేముల్, యాలాల, బషీరాబాద్, మండలాలకు చెందిన గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్ మాట్లాడుతూ. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న..బీఆర్ఎస్ పార్టీకి గౌడ్స్ మద్దతు ఉంటుందన్నారు. 30 సంవత్సరాలలో జరగని అభివృద్ధి 3 సంవత్సరాల్లో చేసి చూపించిన ఘనత. రోహిత్ రెడ్డికి దక్కిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రోహిత్ రెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కారణ పురుషోత్తం. బీసీ సంఘం మండల అధ్యక్షులు. చంద్రశేఖర్ గౌడ్. మండల ప్రధాన కార్యదర్శి. రాకేష్ గౌడ్. గౌతపూర్ గ్రామ సర్పంచ్. రాజప్ప గౌడ్. చంగేస్పూర్ హనుమాన్ దేవాలయ. చైర్మన్ ప్రశాంత్ గౌడ్.రాజు గౌడ్ ప్రవీణ్ గౌడ్.ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లిలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం







నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంతో పాటు కొంషేట్‌పల్లి తుమ్మలపల్లి గ్రామాల్లో ఒకే విడతలో దళిత బంధు ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ మహిళలు, నాయకులు క్షీరాభిషేకం చేశారు.

భారత రాజ్యాంగ దినోత్సవ అవగాహనా కార్యక్రమం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

దేశంలో అత్యున్నత శాసనం భారత రాజ్యాంగమని, భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజైన నవంబరు 26ను 'భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఆచార్య నాగేశ్వరరావు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని గౌలిదొడ్డిలో గల తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాలనందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మౌలానా ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర ఆచార్యులు ఎ. నాగేశ్వరరావు హాజరయ్యారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రాపటానికి పుష్పాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రజిత అధ్యక్షత వహించారు. ప్రస్తుతం రాజ్యాంగంలో 470 ఆర్టికల్స్, 12 షెడ్యూల్స్, 25 పార్టులు ఉన్నవని వక్తలు తెలిపారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను పాటిస్తూ, గౌరవిస్తూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పౌరులందరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమణ, భారతి మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విష్ణుప్రసాద్, జనార్ధన్, అమ్మయ్య చౌదరి, బాలన్న, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం



- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కాలే యాదయ్య

నవతెలంగాణ-మొయినాబాద్

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం మండలంలోని అపోజిగూడ, చిల్కూర్, ఎంకేపల్లి, వెంకటాపూర్, కాశింబౌలీ, అండాపూర్, హిమాయత్‌నగర్ గ్రామాల్లో ప్రచారం చేశారు. ప్రజలు ఎమ్మెల్యే యాదయ్యకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ మాటలు విని మోసపోవద్దని అన్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొడుతుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-మహేశ్వరం

మహేశ్వరం నియోజవర్గ ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు తరపున ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందెల శ్రీరాములను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రావుగాళ్ళ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గట్ట గళ్ళ ప్రశాంత్ మాదిగ, బుర్ర రవి మాదిగ ,బక్కనీ రవి మాదిగ, మహేశ్వరం నియోజకవర్గ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ ,మహేశ్వరం మండల అధ్యక్షులు పెయ్యాల శేఖర్ మాదిగ, అర్జున్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు ఎర్ర కృష్ణమాదిగ, కొత్తగూడెం జగన్ మాదిగ, డాక్టర్ జంగయ్య మాదిగ, ఆనంద్ మాదిగ, రాము మాదిగ, తొట్ల శ్రీనివాస్ మాదిగ, చిన్నా మాదిగ, ఉపేందర్ మాదిగ, జంగయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో భీం భరత్‌ను గెలిపించాలి

- మహేశ్వరం అభ్యర్థి కేఎల్ఆర్

నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల నియోజవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీం భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మహేశ్వరం అభ్యర్థి కిచన్నగారి లక్ష్మారెడ్డి కోరారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....దొరల పాలన మనకు వద్దు ప్రజల పాలన మనకు కావాలని అన్నారు. గడిల పాలన అసలు వద్దు, ఎవరికి దొరకని ముఖ్యమంత్రి ఎవరికి కలవని ముఖ్యమంత్రి కాదు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి లెక్క దర్బార్ పెట్టే ముఖ్యమంత్రి కావాలని అన్నారు. అది కాంగ్రెస్ నాయకులతోనే సాధ్యమన్నారు. అన్ని అబద్ధాలతో ముఖ్యమంత్రి కేసీఆర్ కాలం వెళ్లదీస్తున్నారని అన్నారు. దళిత ముఖ్యమంత్రి చేస్తానని మాట తప్పారని, 2018లో రెండో ఎలక్షన్లలో దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని మాట



తప్పారని అన్నారు. బీఆర్ఎస్‌ను ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీమాజీ అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, నియోజకవర్గ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు జనార్దన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పడాల ప్రభాకర్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్ దవల్ గారి గోపాల్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్‌రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్, పాండు, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, గోపాల్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ న్యాయ దినోత్సవం



- భారత రాజ్యాంగం పౌరునికి స్వేచ్ఛ సమానత్వం న్యాయానికి హామినిస్తుంది
- చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది టి.వెంకటేష్

నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

నేడు జాతీయ న్యాయ దినోత్సవం నిర్వహించనున్నట్టు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది టి.వెంకటేష్ తెలిపారు. శనివారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్, జూనియర్ కాలేజీ, పాత కలెక్టరేట్, బూరుగుపల్లిలో న్యాయ సేవా అధికార సంస్థ, వికారాబాద్ వారు నేషనల్ లా డే సందర్భంగా అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. రాజ్యాంగం అనేది భారత ప్రభుత్వ రాతపూర్వక సూత్రాలు, పూర్వపరాల సమితి అన్నారు. దేశ పౌరుల ప్రాథమిక రాజకీయ సూత్రాలు, విధానాలు, హక్కులు, ఆదేశిక సూత్రాలు, పరిమితులు, విధానాలను రూపొందించినదని తెలిపారు. భారత రాజ్యాంగం దేశాన్ని సార్వభౌమ, లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా ప్రకటించిందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించటానికి ముందు 60 దేశాలకు పైగా రాజ్యాంగాలను డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధ్యయనం చేశారని తెలిపారు. అనంతరం విద్యార్థులతో రాజ్యాంగ పీఠికను చదివించారు. వాహనం ఉన్న అందరూ ఇన్సూరెన్సు చేయించుకోవాలని తెలిపారు. అలాగే పోక్సో చట్టం, బాల్య వివాహల నిషేధ చట్టం, గృహహింస చట్టం, సైబర్ లా చట్టం, సెల్ ఫోన్లను జాగ్రత్తగా వినియోగించుకోవాలని తెలిపారు. వచ్చే ప్రతి మెసేజెస్‌కి రిప్లై ఇచ్చే ముందు జాగ్రత్తగా పరిశీలించి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మోహన్, కళాశాల ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని పెద్దాపూర్, కొంషేట్‌పల్లి, కోట్‌మర్పల్లి గ్రామాల్లోని బీఎస్పీ, కాంగ్రెస్ నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. కె నాగేష్, జుంజురు మహేష్,లు పీఏసీఎస్ మాజీ చైర్మన్ రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాచయ్యల ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల అధ్యక్షుడు నాయబ్‌గౌడ్, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, డైరెక్టర్ యాదయ్య వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు





బీఆర్ఎస్ నేతల అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

- మృతుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం : ఎమ్మెల్యే పైలెట్

నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం దామర్చేడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నేతలు లక్ష్మయ్య, రమేష్ శనివారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. హైదరాబా ద్‌లో ఉండే గ్రామానికి చెందిన ఓటర్లను కలిసి.. బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని రిక్వెస్ట్ చేసేందుకు తుపాను





వాహనంలో బయలుదేరగా హైదరాబాద్ అజీజ్‌నగర్ సమీపంలో వాహనం రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో వారు ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి దామర్చేడ్ గ్రామంలో నిర్వహించిన రమేష్ అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు. రమేష్ కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా నిచ్చారు. తనవంతుగా అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలిపారు. పార్టీ మంచి నాయకులను కోల్పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు నర్సిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని బ్యాలెట్ గుర్తు చూపిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఓట్లు అభ్యర్థించారు.



నవతెలంగాణ

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ
- బ్యాలెట్ నమునాతో ఓటర్లకు అవగాహన
- ఎస్బిపల్లిలో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కొత్తూరు

బీఆర్ఎస్ పార్టీతోనే షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుం దని ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎస్బిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటు వేసే విధానంపై బ్యాలెట్ నమూనాతో ఓటర్లకు అవ గాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారం అవుతుందని అన్నారు. 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం కట్టాల్సి న అవసరం ఉందని పేర్కొన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్యే అంజన్నను మరొకసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు కడల శ్రీశైలం, పీఏసీఎస్ డైరెక్టర్ అజయ్, సీనియర్ నాయకుడు ఎమ్మె నరసింహ, అంబటి కృష్ణయ్య, తిరుపతి, ఎమ్మె నరసింహ, ప్రభాకర్ ఉన్నారు.

పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే..

- అసెంబ్లీలో ప్రజల గొంతుకై సీపీఐ (ఎం) పాదం మోపాలి
- బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఓడించాలి
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

కార్మిక, కర్షక, ప్రజా సమస్యల గొంతుకై అసెంబ్లీలో తన వీనికిడి వినిపించేది ఒక కమ్యూనిస్టులేనని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.. గడిచిన ఏడు దశాబ్దాలకుపైగా ఎన్నో పార్టీలను చూశాం, కానీ ఒవ్వరి బతుకులు మారలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మనకు కొత్తేమి కాదని, అందుకే వాటిని ఓడించాలన్నారు. అసెంబ్లీలో మన సమస్యలని వినిపించే సీపీఐ(ఎం) పార్టీకి ఓటేయాలని అన్నారు. ఈ రాష్ట్రంలో 73 వేల పరిశ్రమలో సుమారుగా కోటి ఇరవై లక్షల కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. కానీ వారికి కనీస వేతనాలు లేవన్నారు. ఒక జీవో కూడా లేదన్నారు. స్కీమ్ వర్కరైన ఆశాలు, అంగన్‌వాడీ, మధ్యాహ్నం భోజన కార్మికుల పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. ఎవ్వరొచ్చి, ఎవ్వరూ పోయిన కార్మికుల సమస్యలు అలానే ఉన్నాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాల ఉనికి లేకుండా చేస్తుందని తెలిపారు. కార్మికుల సమస్యలపై ధర్నాలు, రాస్తారోకోలు, సమ్మెలు చేసేది కమ్యూనిస్టు పార్టీలేనని, అందుకే అసెంబ్లీలో సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధులుగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యూనిస్టుల కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజల మద్దతు కూడా గట్టుకొని పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవాలంటే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ప్రజలు ఓడించాలన్నారు. పేదల పక్షాన పోరాడేది ఒక కమ్యూనిస్టులేనని ప్రజలందరూ గుర్తించుకోవాలన్నారు. సమస్యలు వచ్చి నప్పుడు కమ్యూనిస్టులకు, ఎన్నికలనప్పుడు కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు ఆకర్షితులు కావద్దని విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కార్మికులు, కర్షకులు సంఘటితం కావాలన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్, జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ, నాయకులు వీరన్న, వెంకన్న, కనకయ్య, ప్రభాకర్, గుండె శివకుమార్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల బతుకులు మారాలంటే బీఎస్పీని గెలిపించాలి

- రాజేంద్రనగర్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యరి రాచమల్ల జయసింహ
- శంషాబాద్‌లో విస్తృత ప్రచారం
- అడుగడుగునా జననీరాజనం





నవతెలంగాణ-శంషాబాద్

పేదరికం పోయి బహుజనుల బతుకులు మారాలంటే ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్ల జయసింహ అన్నారు. శనివారం మండల పరిధిలోని తొండుపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విద్యావంతుడైన ఎమ్మెల్యే అభ్యర్థి జయసింహ చేస్తున్న ప్రచారానికి ప్రజలు సంపూర్ణ మద్దతు పలుకుతూ అడుగడుగునా స్వాగతం చెబుతున్నారు. తాను గెలిస్తే చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రజలకు వివరించి ఓటు అడుగుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి నిరోధక పార్టీలను నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. నిరుద్యోగ యువత, రైతులు, వృద్ధులు, మహిళలు పెద్ద ఎత్తున బీఎస్పీకి మద్దతు తెలుపుతున్నారని తెలిపారు. భూకబ్జాలను వారి పేరిట బీఆర్ఎస్ భూస్థాపితం చేయడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల జీవితాలు పాలకుల అసమర్థత నిర్లక్ష్యం కారణంగా రోజురోజుకూ దిగజారుతున్నాయన్నారు. అధికారంలో ఉన్న అగ్రవర్గ పార్టీలు పేదల సంక్షేమం అభివృద్ధి కోసం కాకుండా కేవలం తాయిలాలు ప్రకటిస్తున్నాయన్నారు. ఈ పార్టీలు పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి నిరోధకంగా పనిచేస్తున్నాయని తెలిపారు. విద్య, వైద్యం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో అధికారంలోకి వస్తే బహుజనుల బతుకులు మారుతాయని తెలిపారు. తనను ఏనుగు గుర్తుపై ఓటేసి గెలిపిస్తే రాజేంద్రనగర్ రూపురేఖలు మారుస్తానని తెలిపారు. ప్రభుత్వ విద్య మంచి పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ కాలేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో మెరుగైన వైద్య సదుపాయాలు ప్రభుత్వ ఆస్పత్రులు నెలకొల్పడం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు.



రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే..

- కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి
- రోడ్డు షోకు హాజరు కాని రేవంత్
- అసంతృప్తిలో కార్యకర్తలు
- ఉదయం నుంచి సాయంత్రం వరకు ట్రాఫిక్ జామ్





నవతెలంగాణ-తుర్కయంజాల్

తెలంగాణలో హస్తం పార్టీ అధికారంలోకి రానున్నదని, కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డేనని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం తుర్కయంజాల్ చౌరస్తాలో పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ అధ్యక్షతన రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఉన్న ప్రభుత్వ భూములు అమ్ముకున్న ఎమ్మెల్యేను ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు.

రోడ్డుషోకు హాజరుకాని రేవంత్ రెడ్డి

ఉదయం 11 గంటలకు నిర్వహించ తలపెట్టిన ఈ రోడ్డుషోకు రేవంత్‌రెడ్డి హాజరు కావాల్సి ఉండగా అర్థాంతరంగా రద్దు కావడంతో కార్యకర్తలు అసహనానికి గురయ్యారు. టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్నను పిలిచి ప్రసంగించేలా చేసి మామా అనిపించారు.

ట్రాఫిక్ తిప్పలు

ఉదయం 11 గంటల నుంచి తుర్కయంజాల్ చౌరస్తాలో ట్రాఫిక్ జామ్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మాత్రమే అనుమతి తీసుకొని సాయంత్రం వరకు సమావేశాన్ని కొనసాగించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సమావేశంలో చైర్‌పర్సన్లు అనురాధ రాంరెడ్డి, కప్పరి స్రవంతి, చెవుల స్వప్న చిరంజీవి, కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్, జడ్పీటీసీ భూపతిగళ్ల మహిపాల్ రెడ్డి, బింగి దాసుగౌడ్, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు లక్ష్మీపతిగౌడ్, కొత్తకుర్మ శివకుమార్, చిలుక మధుసూదన్‌రెడ్డి, మర్రి నిరంజ న్‌రెడ్డి, తాడిచెట్టు అశోక్‌గౌడ్, దాసరి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థి కర్రె శ్రీనివాస్ ప్రచారం



నవతెలంగాణ-శంషాబాద్

ప్రజలు తనపై నమ్మకం తో ఓటేసి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి కర్రె శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన శంషా బాద్ మండలంలోని కవ్వగూడ, నర్కూడ, సుల్తా న్‌పల్లి కాచారం, రామంజపూర్, బోటి గూడ, పాలమా కుల, పెద్ద షాపూర్ గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల కు జరగాల్సి న అభివృద్ధి జరగలేదని అన్నారు. రాజకీయంగా ఆర్థికంగా అనగదొక్కుతున్నారని అన్నారు. ఓటేసి గెలిపిస్తే ఈ వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడతానని హామీ ఇచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం బిడ్డగా తనకు నియోజకవర్గంలో సంపూర్ణ అవగాహన ఉంద న్నారు. 15 ఏండ్లలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. ప్రజలు ఆదరించి తనను గెలిపించాలని కోరారు.

ఫార్మా బాధిత రైతులకు అండగా ఎర్రజెండా

- ఫార్మను సీపీఐ(ఎం) వ్యతిరేకించింది
- ఫార్మా పేరుతో రూ. కోట్లు సంపాదించిన బీఆర్ఎస్ నాయకులు
- సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య
- పలు గ్రామాల్లో ప్రచారం





నవతెలంగాణ-యాచారం

ఫార్మా బాధిత రైతులకు ఎల్లప్పుడూ ఎర్రజెండా అండగా ఉంటుందని సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య అన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ధ, సింగారం, నందివనపర్తి, మాల్కీజ్‌గూడ, చిన్న తుండ్లలో ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరిని కలుస్తూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా పేరుతో బీఆర్ఎస్ నాయకులు రూ. కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కిషన్ రెడ్డి ఫార్మా రైతులను నిండా ముంచి ప్రభుత్వానికి లాభం చేకూర్చారని విమర్శించారు. ఫార్మాను వ్యతిరేకించి తమ నాయకులు జైలకెళ్లారని గుర్తు చేశారు. ఫార్మాకు వ్యతిరేకంగా తమ పార్టీ ఎన్నో ఉద్యమాలు చేసి, రైతుల పక్షాన నిలబడిందని తెలిపారు. బాధిత రైతులంతా ఓటుతో బుద్ధి చెప్పాలని వివరించారు. అమావాస్య పున్నానికి వచ్చే వారిని నమ్మొద్దని చెప్పారు. ఫార్మా బాధిత రైతులకు తమ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. సింగారం, కుర్మిద్ధ, నందివనపర్తి, తాడిపర్తి గ్రామాల్లో ఉన్న కౌలు భూములను కాపాడటం కోసం రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, పార్టీ పోరాటాలు కూడా చేసిందని తెలిపారు. ఫార్మా రైతులను పట్టించుకోని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ఓడించాలని ఆయన తెలియజేశారు. రైతులంతా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బి. భూపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి.మధుసూదన్‌రెడ్డి, మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం యంత్రాల మాక్ పోలింగ్



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ఆకాష్ ఐఏఎస్ సెయింట్ మార్క్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో ఎన్నికల సెక్టార్ అధికారులు, అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో మార్క్ పోలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి అధికారి ఆకాష్ ఎన్నికల ప్రక్రియ ను పరిశీలించారు. తాండూరు నియోజకవర్గ ఈవీ ఎం యంత్రాల మాక్ పోలింగ్ ప్రక్రియ సెయింట్ మార్క్ ఇంటర్నేషనల్ పాఠశాలయం దు గల స్ట్రాంగ్ రూమ్ ఆవరణలో సెక్టార్ అధికా రులు, సిబ్బంది పని చేయు విధానాన్ని పరిశీ లించారు. ఎన్నికలకు సరిపడా ఈవీఎం యం త్రాలు, అదనపు ఈవీఎం యంత్రాలు అందుబా టులో ఉన్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉన్నారు.

కారు గుర్తుకు ఓటేయ్యాలని జడ్పీటీసీ ప్రచారం



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని మాల్ కేంద్రంలో జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ఓటు వేయాలని ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు సూచించారు.

కాంగ్రెస్‌లో చేరికలు

- పార్టీలోకి ఆహ్వానించిన కేఎల్ఆర్

నవతెలంగాణ-కందుకూరు



కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాల అమలుకు మొదటి సంతకం అవుతుందని కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కందుకూరు మండల్ లేమూరు గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మూల హనుమంత రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు గోపి రెడ్డి సత్యనారాయణ రెడ్డితో పాటు 50 మంది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగు జంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సభావాత్ కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో, కేఎల్ఆర్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులలో తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. గ్రామ గ్రామాన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రజలు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారు మున్నూరు కాపు సంగం అధ్యక్షులు మూల ప్రభాకర్ రెడ్డి, ఆమనగంటి వెంకట్ రెడ్డితో పాటు 50 మంది చేరినట్లు కే ఎల్ ఆర్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, అనంతరం బడంగ్ పేట మేయర్ చిగురింత పాజాత నరసింహ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిశారు. లేమూరు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూల ఇంద్రారెడ్డి, గూడూరు రవీందర్ రెడ్డి, ఎలుక సుధాకర్ రెడ్డి, గూడూరు మధుకర్ రెడ్డి, గారల వీరేష్ చింతగింది కృష్ణ, మంచాల భాస్కర్, గులివి రమేష్, పెండ్యాల రవి, చిన్నగళ్ళ రాజభూషణం, వంగా పవన్, రెడ్డి మహమ్మద్ అఖిల్, భూసర మోని యాదయ్య, వడ్డే సత్తయ్య, మంచాల లక్ష్మయ్య, గంగేరి గణేష్, కాసంశెట్టి బలరాం, మంచాల చిన్న యాదయ్య, చిన్నగల్ల లక్ష్మయ్య, గులివి నరసింహ, గులివి భాస్కర్, గులివి ప్రభాకర్, గులివి దశరథ కత్తుల సురేష్ ,మంచాల శ్రీనివాస్, ముచ్చర్ల రాములు, భాష మౌని కృష్ణయ్య, డప్పు జంగయ్య, డప్పు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యా వైద్యం ఉపాధికి పెద్దపీట





- కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- విజయవంతమైన విజయభేరీ సభ

నవతెలంగాణ-ఆమనగల్

తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే విద్య వైద్యం ఉపాధికి పెద్దపీట వేస్తానని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆమనగల్ పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయభేరీ సభ విజయవంతమైంది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనేందుకు నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేల సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు పలువురు సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐసీసీ, టీపీసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రేవంత్ రెడ్డి తదితరులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తనకు అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా నిలిచి కల్వకుర్తి శాసన సభ్యునిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వేడుకున్నారు. అంతకు ముందు టీపీసీసీ అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ తదితరులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు ఏకతాటిపై నిలిచి కల్వకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో భాగంగా వికలాంగుల పించన్ రూ.6 వేలకు పేంచీన సందర్భంగా కాంగ్రెస్ అగ్ర నాయకుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీలు అనిత విజయ్, కమ్లి మోత్యా నాయక్, సీనియర్ నాయకులు గుర్రం కేశవులు, వస్పుల జంగయ్య, మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, బిచ్యా నాయక్, ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, సేవా దళ్ అధ్యక్షులు కాన్గుల దశరథం, యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ నాయక్, వస్పుల శ్రీశైలం, అలీం, నాసర్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

మాల, మాదిగలకు కాంగ్రెస్ పార్టీలో చోటు కరువు

సింగపాగ జంగయ్య మాదిగ

నవతెలంగాణ-షాద్‌నగర్



మాల, మాదిగలకు కాంగ్రెస్ పార్టీలో చోటు కరువైందని, ఎవరు పట్టించుకునే నాధుడే లేడని సింగపాగ జంగయ్య మాదిగ, ఆవుల పెంటయ్య మాదిగ అన్నారు. శనివారం వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి వదులుకొని కాంగ్రెస్ పార్టీలో చేరితే మాకు సముచిత స్థానం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరడానికి వెళ్తే మాకు కనీసం కండువా కూడా కప్పలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేము సొంత నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీలో చేరాము సొంత నిర్ణయం మేరకే పార్టీని వీడుతున్నామని తెలిపారు.

రాజ్యంగ నియమాలను పాటించాలి

- ఎంజీఐటీ ప్రిన్సిపాల్ చంద్రమోహన్‌రెడ్డి

నవతెలంగాణ-గండిపేట్



భారత రాజ్యంగ నియమాలను ప్రతి ఒక్క పౌరుడు పాటించాలని ఎంజీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం గండిపేట్‌లోని ఎంజీఐటీ ఇంజనీరింగ్ కళాశాల్లో భారత రాజ్యంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ ఉపోద్ఘాతాన్ని ప్రతి ఒక్కరు చదవాలన్నారు. విద్యార్థులు రాజ్యంగంలో ఉన్న విషయాలను తెలుసుకోవాలన్నారు. విద్యార్థులచే ప్రమాణం చేయించారు. రాజ్యంగ నియమాలను నిబంధనలను పాటించాలన్నారు. రాజ్యంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటు విలువను తెలుసుకున్ని సరైన పాలకుని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఓడీలు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయం

నవతెలంగాణ-చేవెళ్ల



దేవాలయాల దేవాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ పూజారి శ్రీపాద్ అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రానికి చెందిన చేవెళ్ల వాస్తవ్యులు కోనేరి హరిలాల్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయనికి పూజారి శ్రీపాద్ పంతులుకి 10 ఫోకస్ లైట్లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ పూజారి శ్రీపాద్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని అన్నారు. దేవాలయం అభివృద్ధికి తన వంతు సహకారంగా అందజేశారని తెలిపారు.

గండిపేట్‌లో బీఆర్ఎస్ ప్రచారం

- విల్లాస్, అపార్టుమెంటులో ప్రచారం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్‌గౌడ్

నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, నాయకులు పెద్ద ఎత్తున్న ప్రచారం చేశారు. శనివారం గండిపేట్ మండలం మై హెూం అవతార్, అపార్టుమెంటులో గండిపేట్ మండలాధ్యక్షులు స్థానిక కౌన్సిలర్ శ్రీకాంత్‌రావ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి పట్టం కట్టాలని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలను ఓడించాలన్నారు. ఖానాపూర్‌లో గండిపేట్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహ, బండ్లగూడలో మేయర్ మహేందర్ గౌడ్, కార్పొరేటర్లు, మణికొండలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, నాయకులు, నార్సింగి 9వ వార్డులో గండిపేట్ బీఆర్ఎస్ మహిళా మండలాధ్యక్షురాలు పత్తి శోభరాణి, 8 వార్డులో కౌన్సిలర్‌తో కలిసి నాయకులు, మంచిరేవుల గ్రామంలో విష్ణువర్ధన్‌రెడ్డి, పొన్న రమేష్, నార్సింగి ముక్తార్ పాషా, కౌన్సిలర్ కె.ఉషారాణి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేంకటేష్‌యాదవ్, కౌన్సిలర్లు ఉషారాణి, ప్రవీణ్‌కుమార్, పత్తి శ్రీకాంత్‌రావ్, నాయకులు నాగరాజు, ఉపా ధ్యక్షులు పత్తి రాజు, అనిల్, జితేందర్, ఫారుక్, ప్రియాదర్శినీ, జయమ్మ నాగరాజు, సాయిబాబ, మహేష్, శైలేష్‌కుమార్, మహేష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.















